

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 8 అక్టోబర్ 2025

పేజీలు 13




2 లో..

## వైభవంగా పౌర్ణమి గరుడసేవ



8 లో

## సూపర్ జీఎస్టీపై అవగాహన కార్యక్రమాలు

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



4 లో

## మహిళల అభివృద్ధికి.. షీలీడ్స్ ఆంధ్ర..

ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



2 లో..

ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు

# రెచ్చిపోతున్న కబ్జాదారులు..

- యదేచ్ఛగా ఆర్అండ్బి స్థలం ఆక్రమణ చోద్యం చూస్తున్న అధికారులు
- పక్కా నిర్మాణాలు చేపడుతున్న వ్యాపారులు
- కుంచించుకుపోతున్న అంతర్గత రహదారులు
- వాహనాల రాకపోకలకు ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

ఓజిలి, మేజర్‌న్యూస్

జ సందట్లో సడేమియా అన్న చందంగా తయారైంది. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న ఆక్రమణదారుల పనితీరు. ఓజిలి ఆర్టీసీ బస్టాండ్ మెయిన్‌రోడ్డుని ఆనుకుని నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. పలువురు ఆర్అండ్బీకి చెందిన స్థలాల్లో నిర్మాణాలు నిర్మిస్తున్నారు. మెయిన్ రోడ్డు ఇరుకుగా వుండడం, దీనికితోడు అక్రమార్కులు ఆక్రమిస్తుండడంతో సమస్య పెరిగిపోతున్నది. ఆర్అండ్బీ, పంచాయతీ అధికారులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు .ఓజిలి బస్టాండ్ రోడ్డు ఇరువైపులా ఆర్ అండ్ బి రహదారి మార్జిన్లు దర్జాగా అక్రమ నిర్మాణ చేపట్టి ఆక్రమిస్తున్నారు. రహదారిని ఆక్రమించి రేకుల షెడ్ , భవనాలు నిర్మించిన పట్టించుకునే వారే కరువయ్యారు. లక్షల రూపాయలకు నిర్మించి అమ్మేస్తున్నారు. అనంతరం అద్దెలకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వ స్థలాలను అక్రమార్కులు దౌర్జన్యంగా కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు .సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు పెట్రేగిపోతున్నారన్న వాదన వినిపిస్తోంది.

## రామ్మూర్తి నాయుడు సంవత్సరికంలో పాల్గొన్న సీఎం

ముందుగా తల్లిదండ్రులకు నివాళి అర్పించిన సీఎం

రామ్మూర్తి నాయుడు నారా రామ్మూర్తి నాయుడు

స్మృతి వనాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి

నారావారిపల్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించిన చంద్రబాబు

7 లో..





5 లో

## అక్రమ మద్యం, విచ్చలవిడి అమ్మకాలకు తావులేదు

నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు చేస్తాం

తిరుపతి రూరల్ ఎక్సైజ్ అధికారి నరసనాయుడు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ ఎక్సైజ్ పరిధిలో అక్రమ మద్యం, విచ్చలవిడి మద్యం అమ్మకాలకు తావులేదని, ఒకవేళ తన్నిఖీల్లో పట్టుబడితే షాపు లైసెన్స్, బార్ లైసెన్స్ రద్దుచేసి కేసులు నమోదు చేస్తామని తిరుపతి రూరల్ ఎక్సైజ్ అధికారి నర్సనాయుడు హెచ్చరించారు.

## రెచ్చిపోతున్న కబ్జాదారులు..

మొదటిపేజీ తరువాయి

సంబంధిత అధికారులుపట్టించుకోకపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో ఆక్రమణలకు అడ్డుచెప్పేవారు లేరు. దీనితో రహదారి ఇరు వైపులా ఆక్రమణలతో కుచించుకుపోయింది. విశాలంగా రహదారులు ప్రస్తుతం ఇరుకు రోడ్లుగా మారిపోయాయి. భూముల విలువ అమాంతం పెరిగిపోవడంతో ఎక్కడ ఖాళీ స్థలం కనపించినా పాగా వేసేస్తున్నారు. రోడ్లు ఇరుకుగా ఉండటంతో పెద్ద వాహనాలు ఎదురెదురుగా వస్తే తప్పుకునే అవకాశంలేక ప్రమాదాలకు గురవుతున్నాయి. వాహనదారులు, ప్రయాణికులు సైతం ప్రమాదాలకు గురవుతున్నారు. అండ్ బీ రోడ్డును ఆక్రమించి శాశ్వతంగా రేకుల ఇల్లు, భవనాలు నిర్మించారు. ఆర్ అండ్ బి రోడ్డు స్థలం ఆక్రమించి రేకులు షెడ్ నిర్మించినా పట్టించుకునే వారే కరువయ్యారు అధికారులు స్పందించి ఆర్ అండ్ బి రోడ్ల ఆక్రమణలను తొలగించి రోడ్లను పరిరక్షించాలని పలువురు కోరుతున్నారు.



## ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ను ఆదేశించిన సీఎం చంద్రబాబు - ప్రజలను ఆప్యాయంగా పలకరించి వినతి పత్రాలు తీసుకున్న ముఖ్యమంత్రి**





**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని ఆ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా ప్రజాప్రతినిధులు అధికారులు ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. తమ్ముడు నారా రామ్మూర్తి నాయుడు సంవత్సరికం సందర్భంగా మంగళవారం నారావారి పల్లి కి వచ్చిన విషయం తెలిసిందే. రామ్మూర్తి నాయుడు సమాధి నుంచి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ వేరువేరుగా ప్రజల దగ్గర నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అదేవిధంగా పలువురు ప్రజలు తమ సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేసి వివిధ పత్రాలు సమర్పించారు. మంత్రి నారా లోకేష్ బాబు ప్రజల నుంచి తీసుకున్న మీతో పత్రాలను అక్కడున్న జిల్లా స్థాయి అధికారులకు అందజేసి ఈ సమస్యలను పరిష్కరించి తమకు నివేదిక పంపాలని అధికారులను ఆదేశించారు. దాదాపు గంట సమయం పాటు ముఖ్యమంత్రి , మంత్రి లోకేష్ ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు పోయారు. నారా చంద్రబాబు నాయుడు నారావారిపల్లి ప్రజలతో కొంతసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు స్థానికులు ప్రజలు పాల్గొన్నారు.

## ఒకే దేశం ఒకే పన్ను విధానం తగ్గింపులు, మినహాయింపులు భేష్:నాధముని రెడ్డి

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** ఒకే దేశం ఒకే పన్ను అమలులో తగ్గింపుల వల్ల రైతులు,విద్యావిధానం,విద్యుత్ మరియు పేద వర్గాలకు లాభదాయకమని ఈ విధానం భేష్ అంటూ డీ.ఎం.పురం ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు నాదముని రెడ్డి తెలిపారు. వస్తు సేవల పన్ను నుండి విద్య,విద్యుత్ ను మినహాయించడం పై పాఠశాల ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 1970 మోడిఫైడ్ వాల్యూ యాడెడ్ టాక్స్ నుండి జూలై 2017 జీ.ఎస్టీ వరకు ఏ విధంగా మార్పు చెందుతూ వచ్చింది ఈ జీ.ఎస్టీ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ ఎలా పరిపుష్టి చెందుతుందని విద్యార్థులకు వివరించారు. జీ.ఎస్టీ విధానం మినహాయింపు,తగ్గింపులపై వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.దేశం లోని 17రకాల టాక్స్ లను ఒకే పన్ను విధానం కిందకు వస్తాయంటూ వన్ నేషన్ వన్ టాక్స్ అంటూ రంగులతో వేసిన చిత్రపటం ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి,మాలతి,హరి, కలై వాణి,డిల్లీ బాబు,రాములు,కిషోర్ కుమార్,రంజిత్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టీ సూపర్‌గా ఉంది



**యాదమరి, మేజర్‌న్యూస్:** జీ.ఎస్టీ 2.0లో సూపర్‌గా సేవింగ్స్ ఉండడం సంతోషంగా ఉంది అని కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్ ప్రిన్సిపాల్ ఎ.వి.లలిత అన్నారు.విద్యారంగంలోని స్టేషనరీ వస్తువులపై భారీగా పన్ను ఉపశమనం ఉండడం ప్రభుత్వం నకు ఆమె కృతజ్ఞతలు తెలియజేసినారు. నోట్స్ బుక్స్, మ్యాప్స్,అట్లాస్,గ్లోబులు,స్టేషనరీ లపై గతంలో12శాతం జీ.ఎస్టీ ఉండేది ఇప్పుడు 0శాతం ఉన్నది.డ్రాయింగ్ మరియు ఆర్ట్ మెటీరియల్ పై 18శాతం ఉంటే ఇప్పుడు5శాతంఉంటుంది. మాథ్స్ మేటికల్ ,జామెట్రీ కలర్ బాక్స్ పై గతంలో12శాతం ఉంటే ఇప్పుడు5శాతం ఉంటున్నాయి.ఇలా పన్ను తగ్గించటం చాలా హర్షించదగ్గ విషయం అని ముఖ్య అతిధిగావిచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి హెచ్.ఎల్.ఎన్.ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంపై విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంనకు పంచాయితీ సెక్రటరీ శైలజ, వెల్ఫేర్ అస్సిటెంట్ కవిత ఉపాధ్యాయులు కనకాచారి, భాస్కర్ రెడ్డి, మధుసూదన్, దామోదర్ రెడ్డి, సుల్తాన్, చిన్నదొరై, షణ్ముగం, ఆశ, అరుణ, కె.భారతి, మంజులత, మంజుల, మహేష్, సుధాకర్, రాజేశ్వరి, నాగభూషణం, భారతి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్వీయూలో 10న జాబ్ మేళా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఈనెల 10వ తేదీన జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కార్యాలయ అధికారి టి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమో, డిగ్రీ, బీటెక్, ఫార్మసీ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు పలు కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు శుక్రవారం జరిగే జాబ్మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అసంపూర్తిగా నిలిచిపోయిన నగరపాలక సంస్థ కార్యాలయపు పనులకు నిధులు మంజూరు చేయండి..



**తిరుపతి, మేజర్ న్యూస్ :** అసంపూర్తిగా నిలిచిపోయిన తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయం పనులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ కలసి విన్నవించారు. సోమవారం అర్ధరాత్రి రేణిగుంట విమానాశ్రయంలో నారా లోకేష్ కలిశారు. ఈ సందర్భంగా ఆర్ సి మునికృష్ణ మాట్లాడుతూ తిరుపతి నగరం నడిబొడ్డున సిటీ ఆపరేషన్ సెంటర్ పేరట స్మార్ట్ సిటీ నిధులతో2018 లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ఎన్నికల ఏడాదిన్నర ముందు 71 కోట్ల నిధులతో వైసిపి భూమి పూజ చేసిందని కమిషన్ల కోసం కక్కుర్తి పడి పనులు మొదలుపెట్టి రెండు వేలపాటు వైసిపి అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ఎన్నికల ఏడాదిన్నర ముందు 71 కోట్ల నిధులతో వైసిపి భూమి పూజ చేసిందని కమిషన్ల కోసం కక్కుర్తి పడి పనులు మొదలుపెట్టి రెండు సంవత్సరాల పాటు 25% పనులు కూడా పూర్తి చేయలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కమిషన్ల కోసం కక్కుర్తి పడి పనులు 25% కూడా కాలేదన్నారు. అనంతరం కుటుంబం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇప్పటివరకు 80% పనులు పూర్తి చేశామని మిగిలిన 20 శాతం సివిల్ పనులు ఇంటీరియల్ పనుల కోసం 40 కోట్ల బడ్జెట్ అవసరమని కోరారు. నగరపాలక సంస్థ భవన నిర్మాణ పనులు పూర్తవుతే తిరుపతికి తలమానికంగా పెద్ద ఐకానిక్ భవనంగా నిలుస్తుందని చెప్పారు. ప్రస్తుతం మిటర్నటి ఆసుపత్రి భవనంలో మున్సిపల్ కార్యకలాపాలు జరుగుతున్నాయని ప్రజల అవసరాలకు తీవ్ర అసౌకర్యంగా ఉందని పేర్కొన్నారు. కావున తమరు దయ తలచి బిల్డింగ్ పనులు పూర్తయ్యేందుకు నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు మంత్రి నారాలోకి సానుకూలంగా స్పందించి మున్సిపల్ అధికారులతో మాట్లాడి పనులు పూర్తయ్యేలా చూస్తామని చెప్పినట్లు ఆర్ సి మునికృష్ణ తెలిపారు.

## వైద్య సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలి



**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** పారిశుద్ధ నిర్వహణ కార్యక్రమాల పట్ల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ పేర్కొన్నారు. పెద్దపంజాణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమావేశంలో ఎంపీడీవో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, మంచినీటి ట్యాంకుల క్లీనింగ్ క్లోరినేషన్ త్రాగునీటి సరఫరా పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలలో క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బంది పర్యటిస్తూ ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. మంచినీటి నాణ్యత పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఎంపీడీవో బాలాజీ సూచించారు. పెద్దపంజాణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమావేశంలో సిహెచ్ఓ కరుణాకర, పిహెచ్ఎంలు ఎం ఎల్ . హెచ్ పి లు, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను అభినందించిన మంత్రి లోకేష్

**– ఎమ్మెల్యే నానితో సరదాగా మాట్లాడిన మంత్రి లోకేష్**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో చంద్రగిరి సమీపంలో నిర్మిస్తున్న గోవింద ధామాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు సందర్శించారు. డీసీఎంహెచ్ చైర్మన్ దివంగత నాయకుడు సుబ్రహ్మణ్యం నాయుడు కు నివాళులు అర్పించి తిరిగి వస్తున్న సమయంలో గోవింద నామం వద్ద మంత్రి కొంతసేపు ఆగారు. ఈ సందర్భంగా గోవిందరామం పనులను చూసి నేను మంగళగిరిలో గోవింద దామం ను నిర్మాణాలు చేస్తున్నానని, మీరు నాకు పోటీగా చంద్రగిరిలో గోవింద దామం నిర్మిస్తున్నారా అంటూ సరదాగా మంత్రి లోకేష్ స్థానిక శాసనసభ్యులు పులివర్తి నానిని అడిగారు. ఈ ప్రశ్నకు ఎమ్మెల్యే నవ్వడంతో వెరీ గుడ్ అని ఎమ్మెల్యేను అభినందించారు. ఈ సందర్భంగా అక్కడున్న తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వాసు, స్వమాక్స్ సీఈఓ సంగీతం విశ్వనాథం తదితరులు గోవింద దామం పురోగతి గురించి, నిర్మాణం గురించి మంత్రి లోకేష్ కు వివరించారు.

## నారావారి పల్లిలో ఎమ్మెల్యే పాశం



**గూడూరు, మేజర్న్యూస్:** తిరుపతి జిల్లా నారావారి పల్లిలో దివంగత నారా రామ్మూర్తి నాయుడు మొటి వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పాల్గొన్నారు. మంగళవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు రామ్మూర్తి నాయుడు సంవత్సరీక కార్యక్రమంలో భాగంగా నారా వారి పల్లి గ్రామం నందు ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర విద్యా శాఖ మాత్యులు లోకేష్ బాబులను మర్యాద పూర్వకంగా కలశారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్త కొండేపాటి గంగా ప్రసాద్, వెంకటగిరి ఎంఎల్ఏ రామకృష్ణ, ఎంఎల్సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి కూడ పాల్గొన్నారు. ఈసందర్భంగా వీరు రామ్మూర్తినాయుడు చిత్రపటానికి మాల వేసి నివాళులు అర్పించారు.

## తొణుకుమాల గ్రామంలో గోకులం



**చిల్లకూరు, మేజర్న్యూస్:** మండల పరిధిలోని తొణుకు మాల గ్రామ పంచాయతీలో గోకులం (పశువులు షెడ్)కు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.మంగళవారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకల కుమార్, గ్రామ సర్పంచ్ బొమ్మళ త్రివిక్రమ్, ఉప సర్పంచ్ అరిపి నేటి విజయభాస్కర్, గ్రామ పార్టీ అధ్యక్షులు గంగిపాక వెంకటయ్య, ఉపాధ్యక్షులు కావలి వెంకటరమణ, బూత్ కన్వీనర్ గోవిందు సురేష్, ప్రధాన కార్యదర్శి రాగి చంద్రయ్య, బూత్ కో కన్వీనర్ కొండేటి మధు సచివాలయం సిబ్బంది, తెలుగు దేశం పార్టీ నాయకులు మేకల సుమన్, శంకరయ్య, పుచ్చకాయల సురేష్, నాగూర్ షాహెబ్, వేగటాల శ్రీనివాసులు మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## వివాదాస్పద భూముల రీసర్వే



**చిట్టమూరు మేజర్న్యూస్:** మండలంలోని రంగనాథపురం రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 5లో వివాదాస్పద భూముల్లో జిల్లా సర్వేయర్ మంగళవారం సర్వే చేపట్టారు. బాధితులు వెంకటేశ్వర్లు అందించిన సమాచారం మేరకు 2023లో జరిగిన రీసర్వేలో తనకు చెందిన సర్వే నంబర్ 5/1బిలో 1.11 సెంట్లు గాను0 0.99 సెంట్లు నమోదు చేయడంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మూడుసార్లు ఫిర్యాదు చేయడంతో జిల్లా సర్వేయర్ మంగళవారం సర్వే చేపట్టారన్నారు.సర్వేలో స్థానికులు పిట్టి పరంధామయ్యకు చెందిన సర్వేనెంబర్ 5/1ఏలో 2.22 సెంట్లుకు 2.44 సెంట్లుగా నమోదై ఉన్నట్లు గుర్తించారన్నారు. రీసర్వేలో పిట్టిపరంధామయ్యకు ఎక్కువగా నమోదైన0.22 సెంట్లలో 0.12 సెంట్లు తనకు చెందిందిగా జిల్లా సర్వేయర్ ఆదేశాలు ఇచ్చినట్లు వెంకటేశ్వర్లు మేజర్న్యూస్‌కు తెలిపారు.

## బిడ్డ తల్లి ఆరోగ్యం కోసం పోషణ మాసోత్సవం



**చిల్లకూరు, మేజర్న్యూస్:** పోషణ మాసోత్సవంలో భాగంగా మోమిడి, పొన్నవోలు, పాలిచర్లవారిపాళెం అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాసోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పద్మ, రేణుకమ్మ పాల్గొని బాలింతలు, గర్భవతులకు అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహార పదార్థాల గురించి తెలియచేశారు. సీన్ వారీ దొరికే ఆకు కూరలు, కాయగూరలు వినియోగించాలని సూచించారు. పూర్వా ప్రాథమిక విద్య ప్రాముఖ్యత గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పోషకాహారం ప్రాధాన్యతపై తల్లులకు వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రాజేశ్వరి, పద్మజ, మైథిలి, నాగభూషణమ్మ, శాంతి, సుశీలాదేవి, సుమతి, శాంతి రేణుక, కిష్టమ్మ, షాకీరసహాయకురాలు భవానీ ఆశలు. ఆరోగ్య సిబ్బంది బాలింతలు. గర్భవతులు పాల్గొన్నారు.

## స్వదేశీ వస్తువులనే వినియోగిద్దాం : బిజెపి సీనియర్ నాయకులు చిట్టి బాబు కొల్లా



**చిత్తూరు ప్రతినిధి, మేజర్న్యూస్:** స్వదేశీ వస్తువుల ను వినియోగించాలని బిజెపి సీనియర్ నాయకులు చిట్టి బాబు కొల్లా తెలిపారు. చిత్తూరు రూరల్ మండలం నరసింగరాయని పేట కళాశాలలో జీఎస్టీ2.0 పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విద్యావేత్త, బిజెపి నాయకులు చిట్టిబాబు కొల్లా మాట్లాడుతూ దేశం నిర్ణయించుకున్న వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించాలంటే ఆత్మనిర్భర భారత్ విధానాన్ని అనుసరించాలని ఇంటింటా స్వదేశీ, ప్రతి ఇల్లు స్వదేశీకి చిహ్నంగా మారాలి. ఎంత చిన్న వస్తువైన అది మేక్ ఇన్ ఇండియా లేదా మేడ్ ఇన్ ఇండియా గా ఉండాలని, పేద కుటుంబాలు మధ్యతరగతి కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా జిఎస్టి 2.0 ను సరళీకృత విధానంలో గతంలో ఉన్న స్లాబులను తగ్గించి సెప్టెంబర్ 22 నుండి అమలు లోకి తీసుకురావడం జరిగింది. దేశంలోని అత్యధిక జనాభా వినియోగించే సరుకుల పైన జిఎస్టి తగ్గించడం జరిగింది. కాబట్టి కొనుగోలు స్థాయి పెరుగుతుంది వస్తువుల డిమాండ్ ఏర్పడుతుంది నూతన ఉత్పాదకత పెరుగుతుంది ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, స్వదేశీ వస్తువుల వినియోగము తప్పనిసరి అయితే దేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యులవుతారని, తెలిపారు. తర్వాత విద్యార్థులచే ఆత్మ నిర్భర భారత్ స్వదేశీ సంకల్ప ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ధనంజయ, ఆధ్యాపకులు శరత్చంద్ర, మహేష్ బాబు, పరమేశ్వర్ రెడ్డి, రెడ్డి మస్తాన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిబిఐసి భూముల పరిహారంపై సీఎంకి వినతి



**గూడూరు, మేజర్న్యూస్:** తీర ప్రాంతంలో సిబిఐసి (చెన్నై బెంగళూరు పారిశ్రామిక కారిడార్)కి ఎపిఐఐసి సేకరించిన భూముల పరిహారం పంపిణీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ సహకారంతో వినతి పత్రం అందచేశారు. మంగళవారం ముఖ్యమంత్రి నారావారి పల్లి గ్రామంలో పర్యటనకు వచ్చిన సందర్భంగా చిల్లకూరు మండలం బల్లవోలు మరియు వెళ్లపాలెం గ్రామాల నందున్న ఎపిఐఐసి భూముల సమస్యలపై శాసనసభ్యుడుని కలసిన బల్లవోలు తెలుగుదేశం నాయకుడు దువ్వూరు వినయ్‌కుమార్‌రెడ్డి రైతులు పరిహారం సమస్యపై వినతి పత్రం అందచేశారు. ఈ గ్రామాల్లో రైతుల నుంచి భూములు తీసుకుని పది సంవత్సరాలు పైనే అవుతున్నట్లు తెలిపారు. అయితే పరిహారం ఇవ్వకుండానే భూములను ఎపిఐఐసి పేరుతో మార్చడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతోపాటు బ్యాంకులలో పంట రుణాలు కూడ తీసుకోలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. పరిహారం పంపిణీ చేసే వరకు ఎపిఐఐసి పేరుతో మారిన భూములను యధావిధిగా రైతుల పేరుతో మార్చితే ప్రభుత్వ పథకాలు, బ్యాంకుల వద్ద పంట రుణాలు పొందేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దీనిపై విచారించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యానగర్, పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డికి ఘన స్వాగతం



**కోట, మేజర్న్యూస్:** వైయస్సార్సీపి సీనియర్ నాయకులు పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా పార్టీ అధిష్టానం నియమించిన తర్వాత తొలిసారి కోట మండలంలోని తన స్వగ్రామమైన అల్లంపాడుకు వచ్చిన సందర్భంగా మంగళవారం వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు కోట, విద్యానగర్ దారి పొడవున ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియ జేశారు. విద్యానగర్ నుంచి అల్లంపాడు వరకు మోటార్ బైకులతో కార్లు తో ర్యాలీ నిర్వహించారు. అందులో భాగంగా కోట ఆర్టీసీ బస్టాండ్ వద్దన్న అంబేద్కర్ విగ్రహానికి శ్యాం ప్రసాద్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకు ముందు తొలుత విద్యానగర్ లోని సెంటర్లో గాంధీ విగ్రహానికి శ్యాం ప్రసాద్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నిలవాలనిపించారు. అక్కడ నుంచి కోట క్రాస్ రోడ్ లోని దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి శ్యాం ప్రసాద్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దువ్వూరు వెంకటరమణారెడ్డి, దువ్వూరు సాయి కృష్ణారెడ్డి, ఉప్పల ప్రసాద్ గౌడ్, పాదర్తి రాధాకృష్ణారెడ్డి, దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి,పలగాటి సంపత్ రెడ్డి, పాముల సురేంద్ర, వెంకటాద్రి, చిల్లకూరు సాయి రెడ్డి,ఎంజి రవి స్వామి,నరమాల వెంకట రమణయ్య,కోట,వాకాడు,చిట్టమూరు, చిల్లకూరు, గూడూరు మండలాలకు చెందిన వైసిపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సిజెఐపై దాడి అమానుషం

**– మండిపడ్డ ఎస్వీయూ ఉద్యోగులు, ప్రజా సంఘాలు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి అమానుషమని ఎస్వీయూ బోధన, బోధనేతర సిబ్బంది, ప్రజా సంఘాలు మండిపడ్డాయి. ఈ మేరకు మంగళవారం ఎస్వీయూ ప్రధాన ద్వారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, భారీ ఎత్తున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పీసీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి నేటికి 78 ఏళ్లు గడుస్తున్నా దళిత బడుగు బలహీన వర్గాల మీద ఏదో ఒకచోట అవమానాలు అగత్యాలు అణిచివేతలు జరుగుతూనే ఉన్నాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని ఖండిస్తూ, భవిష్యత్తులు ఇలాంటి ఘటనలు జరగకుండా కఠినమైన చట్టాలను ప్రభుత్వం తీసుకురావాలని సూచించారు. భారత దేశంలో ప్రతి పౌరుడు సోదర స్వభావంతో స్వేచ్ఛ వాయువులను పీల్చుకునే విధంగా భారత రాజ్యాంగమును పాలకులు అమలు చేయాలన్నారు. అనంతరం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింతమాకుల పుణ్యమూర్తి మాట్లాడుతూ సీజేఐపై దాడి దుర్మార్గమైన చర్య అంటూ, భారత సుప్రీంకోర్టు జడ్జికే ఇంతటి దుర్మార్గమైన అవమానం జరిగితే, ఇక భారత దేశంలో సామాన్యమైన పౌరుల సంగతి ప్రశ్నార్థకంగా మారిందని ఆవేధన వ్యక్తం చేశారు. దేశద్రోహం, రాజ ద్రోహంగా పరిగణించి దాడిచేసిన వారిపై కఠినమైన శిక్షలు వేయాలని ఆయన డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ నాయక్, బహుజన ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు, సంగీతం సుబ్రమణ్యం, ఎం పద్మనాభం, రఘురాములు, ఉద్యోగ సంఘ నాయకులు, రాజేంద్రప్రసాద్, వాసుదేవరావు, సామ్ రాజ్, సిద్దయ్య, రెడ్డన్న, సామ్రాజ శంకర్ నాయక్, మునీంద్ర, దామోదరం, ప్రసాదు, మోహన్ బాబు, రాఘవేంద్ర, సాహిద్, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన ముస్లిం నాయకులు



కార్వేటినగరం మేజర్న్యూస్: సూపర్ జీ.ఎస్.టి. 2.0 ర్యాలీ అవగాహన కార్యక్రమానికి కార్వేటినగరం మండలం కార్వేటినగరం పట్టణం కు విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు నియోజక వర్గం శాసన సభ్యులు డాక్టర్ వి.ఎం.థామస్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలుకుతూ ఘనంగా దుశ్శాలువతో సన్మానించిన కార్వేటినగరం మండలం ముస్లిం సోదరులు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధంకా పూలన్ సాహెబ్, అబ్దుల్ రెహ్మాన్,ధంకా నియాజ్,షేక్ సందాని,సాజిద్ బాషా,షాజహాన్ ఖాన్,యాకూబ్ ఖాన్, షబ్బీర్ ఖాన్,షర్ఫుద్దీన్,ఇర్ఫాన్ బాషా,ఖలందర్,ధంకా జైలాబ్దీన్,రియాజ్,తదితరులు పాల్గొన్నారు.

# రంగంపేటలో సీఎంకు ఘన స్వాగతం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఒక్కరోజు పర్యటన నిమిత్తం మంగళవారం ఉదయం చంద్రగిరి మండలం రంగంపేట సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఘన స్వాగతం లభించింది. చంద్రగిరి, తిరుపతి, నగరి, శ్రీకాళహస్తి, గంగాధర నెల్లూరు, సూళ్లూరుపేట శాసన సభ్యులు పులివర్తి నాని ఆరణి శ్రీనివాసులు, గాలి భాను ప్రకాష్, బొజ్జల సుధీర్ రెడ్డి, డాక్టర్ థామస్, నెలవల విజయశ్రీ, తుడా చైర్మన్ సి.దివాకర్ రెడ్డి, చూడ చైర్మన్





హేమలత, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నర్సింహా యాదవ్, వన్యకుల క్షత్రియ కార్పోరేషన్ చైర్మన్ సిఆర్.రాజన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, మున్సిపల్ కమిషనర్ మౌర్య, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, అనంతపురం రేంజ్ డిఐజి షిమోషీ వాజ్పేయి, ఎస్పి సుబ్బరాయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, మాజీ ఎమ్మెల్యేలు ఎస్సివి నాయుడు, పరసారత్నం, మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, నాయి బ్రాహ్మణ చైర్మన్ రుద్రకోటి సదాశివం, డిసిసిబి చైర్మన్ అమావాస రాజశేఖరరెడ్డి, తిరుపతి నగరపాలక కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ, తిరుపతి రెవెన్యూ అధికారి రామ్మోహన్, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన నారావారిపల్లెకు బయలుదేరి వెళ్లారు. నారావారిపల్లిలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలుకారు.

**సీఎంకు నాయకులు, అధికారులు సాదర వీడ్కోలు**

జిల్లా ఒక్కరోజు పర్యటన అనంతరం తిరుగుపయణమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సాదర వీడ్కోలు పలికారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్





నగరపాలక మున్సిపల్ కమిషనర్ మౌర్య, ఎస్పి సుబ్బరాయుడు, జాయింట్‌కలెక్టర్ శుభం బన్సల్, అనంతపురం రేంజ్ డిఐజి షిమోషీ వాజ్పేయి, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, చంద్రగిరి శ్రీకాళహస్తి, గంగాధర నెల్లూరు పూతలపట్టు, సత్యవేడు శాసనసభ్యులు పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, డాక్టర్ థామస్, మురళీమోహన్, ఆదిమూలం, తుడా చైర్మన్ సి.దివాకర్ రెడ్డి, చూడ చైర్మన్ హేమలత, శాప్‌చెర్మన్ రవి నాయుడు, యాదవ కార్పొరేషన్ చెర్మన్ నర్సింగ్ యాదవ్, వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సిఆర్‌రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, తిరుపతి రెవెన్యూ అధికారి రామ్మోహన్‌లు ముఖ్యమంత్రికు వీడ్కోలు పలికారు. అనంతరం మధ్యాహ్నం 2.25 గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉండవల్లికి బయలుదేరి వెళ్లారు.

# రామాయణం లాంటి అద్భుత కావ్య రచన చేసిన మహాకవి వాల్మీకి

**కుప్పంలో వాల్మీకి భవనం పూర్తికి నిధులు మంజూరు**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నాగరికత పూర్తిగా అభివృద్ధి చెందని నాటి సమాజ అభివృద్ధిలో మహర్షి వాల్మీకి రచనలు ప్రముఖ పాత్ర



పోషించిందని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆదికవి వాల్మీకి జయంతి ఉత్సవాలలో భాగంగా జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, బిసి నాయకులు షణ్ముగం, అట్లూరి శ్రీనివాసులు, బిసి వెల్ఫేర్ ఆఫీసు రబ్బానీ బాషా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణం లాంటి అద్భుత కావ్యాన్ని రచించారని, తన రచనలతో సమాజంలో అసమానతలను తొలగించే ప్రయత్నం చేశారన్నారు. ఇటువంటి మహాపురుషుల జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయిలో కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించిందన్నారు. కుప్పం నియోజకవర్గంలో వాల్మీకి భవనం నిర్మాణం పూర్తి చేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేసి త్వరలో పూర్తి చేయడానికి చర్యలు చేపడతామన్నారు. నరేగా, నాబార్డ్ నిధుల ద్వారా ఎస్‌సి, ఎస్.టి, బి.సి వంటి వెనుకబడిన వర్గాలకు చెందిన కాలనీలలో మౌలిక వసతుల కల్పన, అభ్యున్నతికి చర్యలు చేపడుతామన్నారు. సమాజంలో ఆర్థిక, సామాజిక అసమానతలను తొలగించడానికి చర్యలు చేపడతామన్నారు.



# మహర్షి వాల్మీకి జయంతికి ఘనంగా నివాళులర్పించిన ఎస్పీ

**చిత్తూరు (క్రైమ్), మేజర్‌న్యూస్:** మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా చిత్తూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ "మహర్షి వాల్మీకి మన సమాజానికి నీతి, ధర్మం, సత్యం అనే విలువలను బోధించిన మహాను భావుడు. ఆయన రచించిన రామాయణం కేవలం ఇతిహాస గ్రంథం మాత్రమే కాక, మనిషి జీవన విధానానికి మార్గదర్శకం. వాల్మీకి రచన ప్రతి మనిషిలో ఉన్న చెడును తొలగించి సద్గుణ మార్గంలో నడిపించే శక్తి కలిగినదన్నారు. అలాగే, "మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ ప్రేరణ. ఆయన దొంగ రత్నాకరుడిగా జీవనం సాగించినప్పటికీ, తపస్సుతో ఋషిగా పరిణామం చెందారు. ఇది చెడు మార్గాన్ని వదిలి సద్గుణ మార్గాన్ని ఎంచుకుంటే ప్రతి వ్యక్తి మహనీయుడవుతాడనే సత్యాన్ని ప్రతిపాదిస్తుందని స్పష్టం చేశారు. ప్రజలరక్షణ, సేవ అనే ధర్మాన్ని పాటించేటప్పుడు మనలో సత్యం, కర్తవ్య నిబద్ధత ఉండాలి. ప్రజలతో సమానంగా వ్యవహరించడం, వారి బాధలను అర్థం చేసుకోవడం, న్యాయం చేయడం అంటే వాల్మీకి చూపిన ధర్మపథంలో నడక వంటిదే," అని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో



అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) ఎస్.ఆర్.రాజశేఖర రాజు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ శివానంద కిషోర్, చిత్తూరు సబ్‌డివిజన్ డీఎస్పీ టి.సాయినాథ్, ఏఆర్ డీఎస్పీ మహబూబ్ బాష, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, మహిళా స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్ఐ అడ్మిన్ సుధాకర్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# మహిళల అభివృద్ధికి... షీ లీడ్స్ ఆంధ్ర

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఎనిమిది సార్లు గెలిపించి..



ఆయను గుండెల్లో పెట్టుకున్న మహిళలకు ఏదైనా చెయ్యాలనే లక్ష్యంతో ఫ్రాంటియర్ మార్కెట్ ఆధ్వర్యంలో "షీలీడ్స్‌ఆంధ్ర" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ప్రభుత్వవిప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కుప్పం కడ కార్యాలయంలో మంగళవారం ప్రారంభించారు. కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామీణస్థాయి నుండి మహిళా వ్యాపారవేతలుగా మార్చడమే ప్రభుత్వం లక్ష్యమని, ఇందుకు గాను శిక్షణతో పాటు బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పిస్తున్నట్లు మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, కడ అడ్వైజర్ రాజ్ కుమార్, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, రెస్కో చైర్మన్ వీజీ ప్రతాప్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి.ఎం రాజు, జనసేనపార్టీ ఇన్చార్జి నరేష్, బిజెపి తులసి నాథ్, కుప్పం మండల అధ్యక్షులు రాజగోపాల్, గుడిపల్లిమండల అధ్యక్షులు సుబ్బు, శాంతిపురం మండల అధ్యక్షులు ఉదయ్‌కుమార్, కడ అడ్వైజరికమిటీ సభ్యులు రామచంద్రన్, వెంకటేష్ (వెంకీ), రాజేంద్ర, నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**గ్రామీణ స్థాయి నుండి మహిళా వ్యాపారవేతలుగా మార్చడమే ప్రభుత్వం లక్ష్యం...**

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల ఆదాయం ఇప్పటికీ అంతంతే. కొందరు చిన్న దుకాణాలు నిర్వహిస్తున్నా కుటుంబ పోషణకు అవి ఏ మాత్రం సరిపోవడం లేదు. ఈ పరిస్థితుల్లో మార్పు తేవాలని కృతనిశ్చయంతో ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు తాను ప్రాతినిధ్యం వహిస్తోన్న కుప్పం నుంచే తొలి అడుగు వేశారు. గ్రామీణ స్థాయి నుండి మహిళా వ్యాపారవేతలుగా మార్చడమే ప్రభుత్వం లక్ష్యంగా పల్లెల్లో చిన్న దుకాణాలు నిర్వహించే మహిళల చేతికి సాంకేతిక అస్త్రాన్ని అందించి ఆదాయం పెంచుతున్నారు. సరకులకు సమీపంలోని కుప్పం వెళ్లే పరిస్థితి తప్పింది. రవాణా ఖర్చులు తగ్గాయి. రాష్ట్రంలో తొలిసారి పైలెట్ ప్రాజెక్టుగా 'షీ లీడ్స్ ఆంధ్ర' పేరిట కుప్పం కడ కార్యాలయంలో మంగళవారం ప్రారంభించారు.

**శిక్షణ ఇచ్చి సహేలీలుగా...** 'ఫ్రంటియర్ మార్కెట్స్' అనే సంస్థ కుప్పం మండలంలోని 23 పంచాయతీల నుంచి పలువురు మహిళలను సహేలీలుగా ఎంపిక చేసింది. సహేలీ అంటే స్నేహితురాలు. వీరికి ఆన్లైన్లో ఆర్డర్లు ఎలా పెట్టాలి, ఎలా ట్రాక్ చేయాలి, వినియోగదారులను ఆకట్టుకునేలా దుకాణాల నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. శిక్షణతో పాటు బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పిస్తున్నట్లు మహిళలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం మండలంలోని 69 దుకాణాలను గుర్తించారు. గ్రామీణమహిళా వ్యాపారవేత్త (ఆరడబ్ల్యూఈ)లను వీరికి అనుసంధానం చేశారు. 'మేరీ సహేలీ' అనే యాప్ ద్వారా సరకులు ఆర్డర్ చేస్తున్నారు. బయటి మార్కెట్తో పోలిస్తే రాయితీ ఎక్కువగా ఉండటం, రవాణా ఖర్చులు మిగలడంతో ఆదాయం పెరిగింది. ఇప్పటివరకు దాదాపు 12 లక్షల ఆర్డర్లు చేశారు. సహేలీలకు ప్రస్తుతం నెలకు రూ.20 వేల వరకు ఆదాయం వస్తోంది.





## వాల్మీకి మహర్షి విగ్రహానికి నివాళులర్పించిన కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా, మంగళవారం ఉదయం తిరుపతి స్వివమ్స్ సర్కిల్‌లో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పుష్పమాలలు వేసి నివాళులు అర్పించి "వాల్మీకి మహర్షి జీవిత మార్గం ు తపస్సు, ధర్మం, రచనా సంపద ు సమాజానికి ఆదర్శప్రాయమైనదని, ఆయన రచించిన రామాయణం భారతీయ సాంస్కృతిక వారసత్వానికి మూలాధారంగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి భరత్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖల సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం, విచ్చలవిడి అమ్మకాలకు తావు లేదు

### ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు కేసులు నమోదు చేస్తాం
### తిరుపతి రూరల్ ఎక్సైజ్ అధికారి నరసనాయుడు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ ఎక్సైజ్ పరిధిలో అక్రమ మద్యం, విచ్చలవిడి మద్యం అమ్మకాలకు తావు లేదని, ఒకవేళ తన్నిఖీల్లో పట్టుబడితే షాపు లైసెన్స్, బార్ లైసెన్స్ రద్దుచేసి కేసులు నమోదు చేస్తామని తిరుపతి రూరల్ ఎక్సైజ్ అధికారి నర్స నాయుడు హెచ్చరించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మొలకల చెరువులు జరిగిన ఆక్రమం మద్యం పరిణామాల దృష్ట్యా ముందస్తుగా, తిరుపతి రూరల్ ఎక్సైజ్ పరిధిలో ప్రత్యేక టీం ఏర్పాటు చేసి ప్రతి ఒక్క వైన్ షాప్, బార్‌ను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తున్నారు. అలాగే వైన్ షాపులలో బారులలో కేటాయించిన సమయంలోనే ఎంఆర్‌పి ధరలకే మద్యం విక్రయించాలని, ఒకవేళ ఎంఆర్‌పి ధరలకు మించి ఎప్పుడు పడితే అప్పుడు మద్యం విక్రయించిన, బెల్ట్ షాపులు నిర్వహించిన, లైసెన్స్ రద్దుచేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు .తిరుపతి రూరల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఈ సంవత్సరం మొదటి నుండి ఇప్పటి వరకు గుర్తించిన కేసుల వివరాలు డిపిఎల్ (బెల్ట్ షాప్) కేసులు-51, నిందితులు అరెస్టు-55, మద్యం స్వాధీనం-104.62, లీటర్లు, స్వాధీనం చేసుకున్న వాహనాలు-5 బహిరంగ మద్యం వినియోగం కేసులు-47, నిందితులు అరెస్టు-47, మద్యం స్వాధీనం -4.47 లీటర్లు, గంజాయి కేసులు-4, నిందితులు అరెస్టు-7, గంజాయి స్వాధీనం-1.9 కేజీలు, స్వాధీనం చేసుకున్న వాహనాలు-2, 4 నమూనాలు డ్రా-63, బార్ నమూనాలు డ్రా-18, కల్లు నమూనాలు డ్రా-36, కింద వివిధ కేసులు నమో దు చేసామని ఆయన తెలియ జేశారు.





## ఎస్.వి. జూ పార్క్‌లో మగ జాగ్వార్ "కుషా" మృతి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** మంగళవారం స్థానిక శ్రీ వేంకటేశ్వర జూలాజికల్ పార్క్‌లో మగ జాగ్వార్ "కుషా" (వయస్సు సుమారు 15



సంవత్సరాలు) దురదృష్టవశాత్తు మృతి చెందినట్లు జూ పార్క్ క్యూరేటర్ సి సెల్వం తెలిపారు. 2013లో హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్క్ నుండి తిరుపతికి తరలించబడిన "కుషా", దాదాపు పదేళ్లుగా సందర్శకుల హృదయాలను గెలుచుకుందన్నారు. మంగళవారం ఎన్‌క్లోజర్‌లో జరిగిన దురదృష్టకర ప్రమాదంలో కుషా ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం చెట్టు ఎక్కే సమయంలో "కుషా" దురదృష్టవశాత్తు చిక్కుకుపోయినట్లు తెలిసింది. వయస్సు, చిక్కుకున్న పరిస్థితుల కారణంగా జాగ్వార్ (కుషా) బయట పడలేకపోయిందని ఆయన వివరించారు. జూ సిబ్బంది, వెటర్నరీ బృందం తక్షణమే స్పందించినప్పటికీ, "కుషా"ను రక్షించలేకపోయారు. అనంతరం ఎస్.వి.వెటర్నరీ యూనివర్శిటీ పాథాలజీ విభాగ నిపుణులు నిర్వహించిన మృతదేహ పరీక్ష (పోస్ట్‌మార్టం)లో, మరణానికి కారణం హైపర్వోలెమిక్ షాక్, అస్ఫిక్షియా (శ్వాస ఆడక మృతి) అని వెల్లడించారు. నియమావళి ప్రకారం, మృతదేహాన్ని పార్క్ పరిధిలోనే శుభ్రతా ప్రమాణాలు పాటిస్తూ, క్యూరేటర్, అసిస్టెంట్ క్యూరేటర్, వెటర్నరీ అధికారులు, సిబ్బంది సమక్షంలో దహనం చేయడం జరిగిందన్నారు. దాదాపు దశాబ్దం పాటు సందర్శకులను అలరించిన అద్భుత జాగ్వార్ కుషాను కోల్పోవడం జూ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, సందర్శకులందరికీ తీవ్ర విషాదాన్ని కలిగించిందని క్యూరేటర్ సెల్వం ఆవేదన వ్యక్తం చేశారు.

## రవిశంకర్ రెడ్డికి డాక్టరేట్ ప్రధానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ సివిల్ ఇంజనీరింగ్ పరిశోధక విద్యార్థి బి.రవిశంకర్ రెడ్డికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు సిఈ రాజా మాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్య డివి.ప్రసాద్‌రావు పర్యవేక్షణలో "ఎక్స్పెరిమెంటల్ ఇన్వెస్టిగేషన్ ఆన్ మెకానికల్ అండ్ డ్యూరబిలిటీ ప్రాపర్టీస్ ఆఫ్ ఫ్లై యాష్ బేస్డ్ జియో పాలిమర్ కాంక్రీట్ బ్లెండెడ్ విత్ జీజీబిఎస్ అండ్ లైమ్ క్యూర్డ్ ఎట్ అంబిఎంట్ టెంపరేచర్" అనే అంశంపై పరిశోధన గ్రంథన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. ఇందుకుగాను బి.రవి శంకర్ రెడ్డికి డాక్టరేట్ ను ప్రధానం చేసినట్లు వెల్లడించారు. ఆయనకు పలువురు ఆచార్యులు, పరిశోధకులు, అకడెమిక్ కన్సల్టెంట్లు, వారి కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రీవారి భక్తులకు అన్నదానం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఏకవీర సేవా ఫౌండేషన్ ప్రతాప్ స్వామి ఆదేశాలతో ప్రతీ ఏటా భక్తి పూర్వకంగా తిరుమలకు పాదయాత్రగా వచ్చే తమిళనాడు భక్తులకు అన్న ప్రసాదాలను పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా చెన్నై నుంచి మంగళవారం తిరుచానూరుకు చేరుకున్న శ్రీమనుతిరయన్ భక్త మండలి యాత్రికులకు తిరుచానూరు కేఎస్ఆర్ కళ్యాణ మండపం వద్ద అన్న ప్రసాదలను అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రతాప్ స్వామి భక్తుల పట్ల ప్రేమ, సేవాభావంతో ఈ మహత్తర సేవను కొనసాగిస్తోందని బిజెపి నేత గుండాల గోపీనాథ్ రెడ్డి తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి,గంగాధర్, జేజి రెడ్డి, సురేష్ స్వామి టి సుబ్రహ్మణ్యం రెడ్డి, నరసింహారెడ్డి, ఏకవీర సేవా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆదికవి వాల్మీకి జయంతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విసి జిఎస్ఆర్ కృష్ణమూర్తి హాజరై వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి పూజలు నిర్వహించి మాట్లాడారు. వాల్మీకి రామాయణం ద్వారా మానవుని జీవితకర్తవ్యాన్ని చాలా చక్కగా వర్ణించి ముందుకు తీసుకెళ్లారని తెలియజేశారు. రాముని వలే జీవించాలి రావణుడువలె కాదని ఇచ్చిన సందేశం మానవ జీవన విధానానికి ఒక దిక్సూచి అని తెలియజేశారు. అనంతరం అకాడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్లా, డీన్ ప్రొ.ఎస్.దక్షిణామూర్తి శర్మ, డిఇఓ డైరెక్టర్ సాహిత్య విభాగఆచార్యులు ప్రొ.సి.రంగనాథన్, సాహిత్య సంస్కృతి స్కూల్ డీన్ ప్రొ.సత్యనారాయణాచార్య రామాయణం ద్వారా మానవుని జీవన మనుగడ విధానాన్ని కళ్ళకు కట్టినట్లు చూపడం అందరికీ మార్గదర్శకమని తెలియజేశారు. ఇందులో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రిని కలసిన బడి సుధా యాదవ్

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును నారావారిపల్లెలో మంగళవారం తెలుగు దేశం పార్టీ నేత, పొదిపట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ బడి సుధాయాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. చంద్రబాబు తన సోదరుడు నారా రామ్మూర్తినాయుడు సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొని తిరిగి విజయవాడకు వెళుతున్న సందర్భంగా హెలిపాడ్ లో చంద్రబాబును బడి సుధా యాదవ్ కలిశారు. బడి సుధాయాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాత్రింబవళ్లు అహర్నిశలు కృషి చేస్తున్నారని, దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చెందబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహిళ అదృశ్యం... కేసు నమోదు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ఓ మహిళ ఇంటి నుండి వెళ్లి కనబడకుండా పోయిన ఘటన పెనుమూరు మండలం సాతంభాకం గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పెనుమూరు ఎస్ఐ వెంకట నరసింహ తెలిపిన వివరాల ప్రకారం. పెనుమూరు మండలం సాతంభాకం పంచాయతీ బలిజిపల్లి గ్రామానికి చెందిన గోపి భార్య సౌజన్య ఫిర్యాదు మేరకు, సాతంభాకం పంచాయతీకి బలిజపల్లి గ్రామానికి చెందిన గోపి సౌజన్య దంపతుల కుమార్తె డి.ఉషశ్రీ(21) గతవారం శనివారం రోజున ఇంటి వద్ద ఉండి బయటికి వెళ్లి వస్తానని వెళ్లిన మహిళ రాత్రి అయినా ఇంటికి తిరిగి రాలేదు. దీంతో ఆమె భర్త గోపి పలుచోట్ల గాల్లింపులు చేశారు. ఆచూకీ తెలియక పోవడంతో మంగళవారం గోపి సౌజన్యలు కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయిపై దాడికి ఎంపీ ఖండన



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** భారత ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులు బి.ఆర్.గవాయిపై జరిగిన దాడిని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించిందని, న్యాయం, రాజ్యాంగ విలువలను గౌరవించే ప్రతి భారతీయుడి మనస్సాక్షిని కదిలించిందని ఆయన తెలిపారు. ఈ దాడి ఒక వ్యక్తిపై జరిగినదిగా కాకుండా భారత న్యాయవ్యవస్థపై జరిగిన దాడిగా చూడాలని ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు. భారత న్యాయవ్యవస్థ మన రాజ్యాంగాన్ని, ప్రజల హక్కులను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన గుర్తుచేశారు. ఈ క్లిష్ట సమయంలో తాను ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయి తోపాటు మొత్తం న్యాయవ్యవస్థకు మద్దతు ప్రకటిస్తున్నానని ఎంపీ తెలిపారు. గవాయి సురక్షితంగా, ఆరోగ్యంగా ఉండి న్యాయస్ఫూర్తిని నిలబెట్టేందుకు దేవుడు ఆయనకు మరింత శక్తి, ధైర్యం ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.

# సూపర్ జీఎస్టీ పై వ్యాసరచన పోటీలు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాలలో భాగంగా మండలంలో ఎంపీ డీఓ బాలాజీ ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కరసనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజనీదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్ పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే విజయ శ్రీ, మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యం



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్. నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యంలు మర్యాదపూర్వకంగా కలిశారు. చంద్రగిరి నియోజకవర్గంలోని నారావారిపల్లి గ్రామంలో మంగళ వారం జరిగిన తన సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

# సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని ముత్తుకూరు గ్రామ సచివాలయాన్ని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో రికార్డుల నిర్వహణ సక్రమంగా చూడాలని, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పథకం పట్ల అందరికీ అవగాహన కలిగించాలని, పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలను ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, పంచాయతీ కార్యదర్శులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో కలిసి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఎంపీడీవో సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కేబుల్ వైరు చోరీ



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని శెట్టిపేట పంచాయితీ తోటకూరపల్లికి చెందిన రైతు యొక్క కేబుల్ వైరు చోరీ జరిగింది. సర్పంచ్ ఓబుల్ రెడ్డికి గ్రామానికి సమీపంలో బోరు మోటారు ఉంది. సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు బోరు మోటారుకున్న కేబుల్ సుమారు 50 మీటర్లు వైరును దొంగలించుకుని వెళ్లారు. వ్యవసాయం జీవితంలో మారిన ప్రస్తుత సమయంలో వైర్ల దొంగతనాలు రైతులను మరింత కుంగదీస్తోంది.

# పెన్షనర్ల ఆర్థిక సమస్యలు తీర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



**పలమనేరు మేజర్ న్యూస్:** స్థానిక పెన్షనర్ల సంఘం కార్యాలయం నందు పెన్షనర్లసమావేశం కార్యదర్శి గురుమూర్తి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యలు సాధారణంగా ఉన్నప్పటికీ గత ఐదు సంవత్సరాల కాలం తీవ్ర స్థాయిలో ఎదుర్కొంటున్నామని ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి 16 నెలల కాలమైన పూర్వ పంథాలోనే నడుస్తూ ఉందని ఆరోపించారు. అనేక సంఘాలలో అనేక సంస్థలలో సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ఇంతవరకు పాత బకాయిలు, 12వ పిఆర్సి, ఐఆర్ లు, చెల్లించడంలో అలసత్వం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం వారు ఇచ్చిన హెచ్ఆర్ఏ, అడిషనల్ క్వాంట గత ప్రభుత్వం నిరంకుశంగా తగ్గించిందని వీటిని యధాస్థితికి పెంచాలని మీరు చెల్లించిన పాత బకాయిల్లో పెన్షనర్లు అతి తక్కువ మంది పొంది ఉంటారని అన్ని వర్గాల వారు తీవ్ర ఆర్థిక సమస్యల్లో ఉన్నారని ప్రభుత్వానికి వారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి దవనమని, ఉపాధ్యక్షులు విజయ కుమార్ రెడ్డి, పొన్ముడి, సుబ్రహ్మణ్యం, శేఖర్, సిద్ధ మనోహర్, సూర్యనారాయణ రెడ్డి, విజయ్ కుమార్, శ్యామ్ రాజ్,వెంకటేశ్వర్లు, వేణుగోపాల్,మురళీధర, సత్యనారాయణ, ప్రసాద్, పాండురంగయ్య, రామ్మూర్తి, బాలాజీ, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి అందరికీ ఆదర్శనీయం

- వచ్చే సంవత్సరంలోపు వాల్మీకి భవనం పనులు పూర్తి చేయాలి
- వాల్మీకి జయంతి రోజు శెలవు ప్రకటించాలని వాల్మీకులు డిమాండ్



**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రపంచానికి రామాయణ ఇతిహాసాన్ని అందించిన మహర్షి వాల్మీకి, వేటగాడైన వాల్మీకి రామనామాన్ని జపిస్తూ మహర్షిగా మారిన తీరు అందరికీ ఆదర్శనీయమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నంలు కొనియాడారు.మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని కుప్పం నియోజకవర్గ వాల్మీకి భవన్ లో ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాలతో పాటు,వాల్మీకుల అభివృద్ధి కి ప్రభుత్వం కట్టుబడి ఉందని,వాల్మీకుల సమస్యలను ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.వాల్మీకి భవన్ ను పూర్తి చేసి వచ్చే వాల్మీకి జయంతి ని వాల్మీకి భవన్ లోనే ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘ నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలో 5 జిల్లాల్లో ఎస్టీ లుగా ఇతర ప్రాంతాల్లో బి.సిలుగా, ఒక్క వాల్మీకులు మాత్రమే వున్నారని..ఈ వివక్షను తొలగించి, రాష్ట్ర మంతా వాల్మీకులను ఒకే విధంగా పరిగణించాలని వారు కోరారు. వాల్మీకుల చిరకాల వాంఛ అయినటువంటి ఎస్టీ హోదా పునరుద్ధరణ ఒక్క చంద్రబాబు నాయుడు వలనే సాధ్య మవుతుందని, ముఖ్యమంత్రి దృష్టికి ఎస్టీ హోదా విషయమై తీసుకెళ్లాలని వారు కోరారు.వాల్మీకి జయంతి రోజు కర్ణాటక రాష్ట్రంలో లానే ఇక్కడ శెలవు ప్రకటించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి డైరెక్టర్, కుప్పం నియోజకవర్గ వాల్మీకి వర్కింగ్ కమిటీ అధ్యక్షులు మల్లానూరు ప్రేమకుమార్ ,టిటిడి బోర్డు సభ్యులు శాంతారాం,కడా అడ్వైజర్ రాజ్ కుమార్, రఘు, రామచంద్ర, కుప్పం మండల తెదేపా అధ్యక్షులు రాజ్ గోపాల్,మున్సిపల్ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, రెస్కోచైర్మన్ ప్రతాప్, నియోజకవర్గ వాల్మీకి నేతలు కేశవదాసు భాగవతార్, వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ బాబు నాయుడు, బేటప్పనాయుడు, మునిరత్నం, మురళి, సూరి, కంగుంది బాబు, జయరాం నాయుడు, కౌన్సిలర్లు జిమ్ దాము, సురేష్, గోవింద సామి, మొదలైనవారు, నాలుగు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో వాల్మీకులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు తప్పవు : కమిషనర్

- కుప్పంలో ప్లాస్టిక్ పై కొనసాగుతున్న తనిఖీలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అన్నారు.ప్లాస్టిక్ కవర్లు,సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వస్తువులు అమ్మకం జరిపితే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే పలుమార్లు దుకాణ యజమానులను ప్లాస్టిక్ కవర్లు వినియోగించవద్దని హెచ్చరించామన్నారు. దుకాణాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తూ యజమానులకు నోటీసులు జారీ చేశామన్నారు.ప్రజలు సైతం ప్లాస్టిక్ కవర్ల స్థానంలో గుడ్డ సంచులు, బుట్టలు వినియోగించడం అలవాటు చేసుకోవాలన్నారు. స్వర్ణ కుప్పం – స్వచ్ఛ కుప్పం కార్యక్రమంలో భాగంగా ఈనెల 2వ తేదీ నుండి సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం నియంత్రించడంలో భాగంగా కమిషనరు ఆదేశాల మేరకు కుప్పం పురపాలక సంఘం శానిటరీ ఇన్స్పెక్టర్ వారి ఆధ్వర్యంలో పురపాలక సిబ్బంది మంగళవారం పట్టణంలోని పలు దుఖాణాలలో తనికీలు నిర్వహించి సింగిల్ యూస్ ప్లాస్టిక్ విక్రయిస్తోన్న పలు షాపు యజమానులకు పెనాల్టీలు వేయడం జరిగినది.

# ఈ మలుపు.. మృత్యువుకు దారి చూపుతుంది

- సూచిక బోర్డులు ఏర్పాటు చేయండి...



**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలంలోని అనుప్పల్లి పంచాయితీలో గల నూతుకుంటపల్లివేప కుప్పం రహదారి మలుపు ప్రమాదకరంగా మారింది. ఈ ప్రమాదకర మలుపులో ఎలాంటి సూచిక బోర్డులు లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నూతకుంటపల్లి నుండి వేప కుప్పం గ్రామం మీద తిరుపతికి నిత్యం వేలాది వాహనాలు ఈ రహదారిలో వెళ్తం టాయి. ద్విచక్ర వాహనం నుండి లారీల వరకు వేలాదిగా వెళ్ళే ఈ రహదారిలో నూతుకుంటపల్లి మలుపు వద్ద పెద్ద మలుపు ప్రమాదకరంగా ఉంది ఇక్కడ రాత్రుల్లో ఈ మలుపు అస్సలు కనబడక నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ మలుపుకు సంబంధించి సూచిక బోర్డులు సైతం లేకపోవటంతో కొత్తగా వచ్చే వాహనాలు ఇబ్బందులు గురి కావడంతో పాటు అదుపు తప్పే ప్రమాదం లేకపోలేదు. కొద్దిగా స్పీడుగా వచ్చే వాహనాలు సైతం ఈ మలుపు వద్ద కంట్రోల్ చేయలేక డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తే కనీసం సూచిక బోర్డులను గమనించి స్పీడు తగ్గించి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు వహించే అవకాశం లేకపోలేదు. దీంతో పాటు మలుపు వద్ద ఎలాంటి విద్యుత్ దీపాలు లేకపోవడంతో రాత్రుల్లో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. అదేవిధంగా స్పీడు బ్రేకర్లు సైతం ఏర్పాటు చేసి వాటికి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని నూతకుంటపల్లి, వేప కుప్పం గ్రామస్తులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని స్థానికులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# విదేశీ వద్దు స్వదేశీ ముద్దు



**గుడిపాల, మేజర్‌న్యూస్:** ఆత్మనిర్భర భారత్, స్వదేశీ వస్తువుల వినియోగం, జీఎస్టీ2.0పై మంగళ వారం మండలంలోని సి. ఎస్ఆర్ కళాశాల విద్యార్థులతో అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విద్యావేత్త బిజెపి నాయకులు చిట్టిబాబు కొల్లా మాట్లాడుతూ దేశం నిర్ణయించుకున్న వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించాలంటే ఆత్మనిర్భర భారత్ విధానాన్ని అనుసరించాలి. ఇంటింటా స్వదేశీ, ప్రతి ఇల్లు స్వదేశీకి చిహ్నంగా మారాలి. ఎంత చిన్న వస్తువైన అది మేక్ ఇన్ ఇండియా లేదా మేడ్ ఇన్ ఇండియా గా ఉండాలి. పేద కుటుంబాలు మధ్యతరగతి కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా జీఎస్టీ 2.0 ను సరళీకృత విధానంలో గతంలో ఉన్న స్లాబులను తగ్గించి సెప్టెంబర్ 22 నుండి అమలులోకి తీసుకురావడం జరిగింది. దేశంలోని అత్యధిక జనాభా వినియోగించే సరుకుల పైన జీఎస్టీ తగ్గించడం జరిగింది. కాబట్టి కొనుగోలు స్థాయి పెరుగుతుంది వస్తువుల డిమాండ్ ఏర్పడుతుంది నూతన ఉత్పాదకత పెరుగుతుంది ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. స్వదేశీ వస్తువుల వినియోగము తప్పనిసరి అయితే దేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యులవుతారని, తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ లోకేష్ రెడ్డి, ప్రిన్సిపల్ రామచంద్ర, ఆధ్యాపకులు అర్జున్, రంజిత్, మీనాకుమారి, గాయత్రి, బిజెపి నాయకులు సోమనాథ్ గౌడ్, రెడ్డి మస్తాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు తీరు మారదా

- అనాలోచితమైన నిర్ణయాలు వలన భక్తులకు ఇబ్బందులు
- మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు తీరు మారడం లేదని కాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. ఆలయం సమీపంలో భక్తులు కోసం ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు వారు పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ ఒకటవ, రెండవ, మూడవ గేట్లు నుండి ఆలయంలోకి ప్రవేశించిన భక్తులు నాలుగో గేట్ నుండి బయటకు వస్తే చెప్పులు లేకుండా ఎండలో తారు రోడ్డు మీద కాళ్ళు కాలుతూ తట్టు కోలేక పరిగెడుతున్నారని వాట్సాప్ పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించారు మంచిదే కానీ కాంట్రాక్టర్లకు కొమ్ము కాసే విధంగా దానికోసం మొదట కార్పెట్ ఏర్పాటు చేశారు. రోడ్డుపైన కూల్ పెయింట్ వేశారు. మళ్లీ కొబ్బరి మట్టలతో పందిళ్ళు ఏర్పాటు చేశారు. చివరగా రేకుల షెడ్లను ఏర్పాటు చేశారు. ఆలయం నిధులు ఈ విధంగా దుర్వినియోగం చేయడం సరైన పద్ధతి కాదు పునరాలోచించాలని తెలిపారు. ఎట్టకేలకు రేకుల షెడ్డు ఏర్పాటు చేయడం మంచిదే. అయితే భక్తులు కోసం ఏర్పాటు చేసిన షె డ్డులో ఏమో వాహనాలు మళ్లీ ఎండలో భక్తులు అనే పరిస్థితి ఏర్పడింది. అధికారులు మొద్దు నిద్ర వీడి ఏసీ గదుల నుండి బయటకు వచ్చి భక్తులు వేతలను గమనించి భక్తులు కోసం ఏర్పాటు చేసిన షెడ్లలో వాహనాలు పార్కింగ్ చేయకుండా చేయాలి అని తెలిపారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిఎస్టి పై అవగాహన సదస్సు



**ఏర్పేడు, మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వం 2025 లో జీఎస్టీ 2.0 సంస్కరణలను ప్రవేశపెట్టిందని పాపా నాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జీ.వి. ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు జీఎస్టీ పై అవగాహన సదస్సు ఉద్దేశించి మాట్లాడుతూ జీఎస్టీ లో మార్పులు రెండు పన్ను స్లాబులు మాత్రమే ఉంచబడ్డాయన్నారు. కళాశాల కామర్స్ అధ్యాపకులు డాక్టర్ జలగం రామాంజులు మాట్లాడుతూ 2017 లో జీఎస్టీ సంస్కరణ కమిటీ లో మన తెలుగువారైన కేంద్రఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, జాతీయ చార్టెడ్ అకౌంటెంట్స్ అధ్యక్షుడు దేవరాజ రెడ్డి లు కృషి ఫలితంగా సంస్కరణలు అమలులోకి వచ్చాయన్నారు. 2025 జీఎస్టీ మలి విడత సంస్కరణల్లో భాగంగా ముందున్న నాలుగు స్లాబులకు బదులుగా, రెండు స్లాబుల్లో(5 శాతం,18 శాతం) తగ్గించడం వల్ల రైతులకు, అల్పాదాయ వర్గాలకు, విద్యా, వైద్య రంగాలకు గణనీయంగా జీఎస్టీ రేట్లు తగ్గాయి అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్. ఉమా, రాఘవరెడ్డి, వెంకట సురేష్, శ్రీమన్నారాయణ, శంకరప్ప, సువర్ణ, అమరేశ్వర రెడ్డి, షమీర్ , వై వి రాధ, ప్రసాద్, సాయి తేజ, సుధాకర్ రెడ్డి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కృష్ణ కిషోర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇరకం దీవిలో ఘోర విషాదం
## పులికాట్ సరస్సులో నీటిలో పడి బాలుడు మృతి





**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఇరకం దీవిలో జరిగిన దుర్ఘటనలో ఆ గ్రామమంతా విషాదఛాయలతో అలుముకుంది. స్థానికుల వివరాలు మేరకు తమిళనాడు రాష్ట్రంలోని తిరువల్లూరు జిల్లా ఎన్నూరు కుప్పం ప్రాంతానికి చెందిన హేమరాజ్ తన తాతగారు ఊరైన ఇరకం దీవిలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవానికి వచ్చారు. సోమవారం సరదాగా బోటు షికారుకు తాతా, మనవడు వెళ్లడంతో మన కుప్పం వద్ద హేమరాజ్ బోటు నుండి జారిపడి పులికాట్ సరస్సులోని లోతైన నీటిలో మునిగిపోయాడు విషయం గ్రామస్తులు తెలియపరచడంతో విషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే ఆ ప్రాంతానికి సుమారు 10, 15 పడవలతో చేరుకొని గజ ఈతగాల సహాయంతో గాలింపులు చేపట్టారు అయితే ఆ బాలుడు ఆచూకీ దొరకలేదు మంగళవారం ఉదయం బాలుడు మృతి చెంది నీటి పై తేలాడటంతో బాలుడిని గమనించిన గ్రామస్తులు బాల్నుడిని ఇరకం దీవికి తీసుకెళ్లారు దీంతో ఆ గ్రామమంతా దిగ్భ్రాంతికి గురి అయింది. తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తీవ్రఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## శారదకి డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ పరిశోధన విద్యార్థిని ఎన్ శారదకి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య అనురాధ తెలిపారు. ఈమె అసిస్టెంట్ ప్రొఫెసర్ డి సుజాత ఇన్స్టిట్యూట్ ట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ మార్గదర్శకత్వంతో ' ఎవాల్యూషన్ ఆఫ్ సెలెక్టెడ్ ఇండియన్ మెడిసినల్ ప్లాంట్స్ ఫర్ దైర్ అన్టి డయాబెటిక్ ఆక్టివిటీ విత్ ఇన్ విట్రో అన్డ్ ఇన్ వివో మెథడ్స్' అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించారు. ఇందుకుగాను పరిశోధన విద్యార్థిని ఎన్ శారదకి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు వెల్లడించారు. ఆమెకు డాక్టరేట్ రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## నవోదయ పరీక్ష దరఖాస్తులకు గడువు పొడిగింపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** 2028–27 విద్యా సంవత్సరానికి 9వ, 11వ తరగతులలో జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశాల కోసం దరఖాస్తుల గడువును అక్టోబర్ 21 వరకు పొడిగించినట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ విశ్వనాథ రెడ్డి తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నవోదయ ప్రవేశ పరీక్షకు సంబంధించి దరఖాస్తు ప్రక్రియ, అర్హతలతో పాటు మరిన్ని వివరాల కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు స్థానిక వరదరాజనగర్లోని "విశ్వం సైనిక్ – నవోదయ కోచింగ్ ఇనిస్టిట్యూట్"ను సంప్రదించవచ్చని, లేదా 8688888802, 9399976999 నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

## కెనుమాకులపల్లి పంచాయతీకి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవార్డు




**శాంతిపురం, మేజర్ న్యూస్:** మండలంలోని కెనుమాకులపల్లి గ్రామపంచాయతీకి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అవార్డు దక్కింది. సోమవారం ఈ అవార్డును సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సర్పంచ్ ఏవి జయరాం, పంచాయతీ కార్యదర్శి ఎఎస్ స్వాతి అందుకున్నారు. ఇతర పంచాయతీ సర్పంచులు కెనుమాకులపల్లి ఆదర్శంగా తీసుకోవాలని సూచించినట్లు సర్పంచ్ తెలిపారు. పంచాయతీని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏవి జయరాం మాట్లా డుతూ సి ఎం చేతుల మీదగా అవార్డు అందుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ స్ఫూర్తితో మరింత అభివృద్ధికి పాటుపడతానన్నారు. పంచాయతీలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కొరత లేకుండా ఏర్పాటు చేశామన్నారు.. రానున్న రోజుల్లో పంచాయతీ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయడమే ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో, పంచాయతీ సెక్రెటరీ ఎఎస్ స్వాతి, పంచాయతీ సర్పంచ్ ఏ వి జయరాం పాల్గొన్నారు.

## రామ్మూర్తి నాయుడు సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

**- ముందుగా తల్లిదండ్రులకు నివాళి అర్పించిన సీఎం**

**- రామ్మూర్తి నాయుడు నారా రామ్మూర్తి నాయుడు స్మృతి వనాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి**

**- నారావారిపల్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించిన చంద్రబాబు**



**చంద్రగిరి, మేజర్న్యూస్:** రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి తన సోదరుడు దివంగత నారా రామ్మూర్తి నాయుడు సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళవారం ఉదయం విజయవాడ నుంచి హెలికాప్టర్ లో తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం ఆరేపల్లి రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ లో దిగారు. అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పలువురి ఎమ్మెల్యేలు జిల్లా అధికారులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. రంగంపేట నుంచి రోడ్డు మార్గంలో స్వగ్రామమైన నారావారిపల్లెకి చేరుకున్నారు.

**ఇంట్లో సంవత్సరిక కార్యక్రమం....**

దివంగత నేత నారా రామ్మూర్తి నాయుడు మన నుంచి సంవత్సరం రోజులు గడుస్తున్న నేపథ్యంలో నారావారి పల్లి గ్రామం ముఖ్యమంత్రి స్వగృహంలో మంగళవారం సంవత్సరకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సీఎం సతీమణి నారా భువనేశ్వరి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తో పాటు, వారి కుటుంబ సభ్యులు, నారా రోహిత్ తదితరులు పాల్గొని రామ్మూర్తినాయుడు కి నివాళులు అర్పించారు. తన నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన కుటుంబ సభ్యులు బంధువులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ర్యాలీగా తల్లిదండ్రుల సమాధుల వద్దకు వెళ్లిన సీఎం....**

ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన నివాసం నుంచి కార్యకర్తలు నాయకులు బంధువులు అధికారులతో కలిసి ర్యాలీగా ప్రజలకు అభివాదం తెలుపుతూ తన తల్లిదండ్రుల సమాధి వద్దకు వెళ్లారు. ముందుగా తండ్రి ఖర్జూర నాయుడు, తల్లి అమ్మున్నమ్మ సమాధుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళి అర్పించారు.

**రామ్మూర్తినాయుడు స్మృతి వనాన్ని ప్రారంభించిన సీఎం**

దివంగత నాయకుడు నారా రామ్మూర్తి నాయుడు సంవత్సరికం సందర్భంగా మంగళవారం నారావారిపల్లెలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన తల్లిదండ్రుల సమాధుల సమీపంలో ఏర్పాటు చేసిన నారా రామ్మూర్తి నాయుడు స్మృతి వనాన్ని ప్రారంభించారు. రామ్మూర్తి నాయుడు సమాధి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళి అర్పించారు. ముఖ్యమంత్రితోపాటు రాష్ట్ర మంత్రి నారా లోకేష్, వారి కుటుంబ సభ్యులు నారా భువనేశ్వరి, నారా ఇందిరమ్మ, నారా రోహిత్ తదితరులు నివాళి అర్పించి ప్రత్యేక పూజలు చేశారు. వేదమంత్రాలతో సంప్రదాయబద్ధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని లతో పలువురు ఎమ్మెల్యేలు తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## బోధనలో ఏఐ టెక్నాలజీని వినియోగించాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** డీఎస్సీలో ఇటీవల ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు విద్యార్థులకు ఏఐ టెకెన్నాలజీని వినియోగించి బోధన చేయాలని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీ శంకర్ పేర్కొన్నారు. విశ్వం స్కూల్ వేదికగా గత ఐదు రోజులుగా జరిగిన శిక్షణా కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ హాజరై పలు అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చారు. గౌరీ శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, డ్రాప్అవుట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డీఈఓ కేవీఎన్ కుమార్ మాట్లాడుతూ తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు, వర్క్ స్టూడెంట్ అసెస్మెంట్ బుక్లెట్ అనుసంధానంగా బోధించాలన్నారు. పాఠశాలలో నిర్వహించాల్సిన రిజిస్టర్లపై సమగ్ర అవగాహనతో శిక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి నరసింహులు, స్టేట్ అబ్జర్వర్ తో పాటు డివైఇవో మహేశ్వర రావు, ఎంఈఓలు బాలాజీ, జనార్ధన్ రాజు, ప్రేమలత, అసిస్టెంట్ అలెస్కా మీనాక్షి, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి కేడీ సారధి పాల్గొన్నారు. సందర్భంగా ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించిన విశ్వం విశ్వనాథరెడ్డి, విశ్వచందన్ రెడ్డిని వారు అభినందించారు.

## సహజ పద్ధతిలో పెరటి తోటల పెంపకంలో సికె పల్లి గ్రామ సమాఖ్య ప్రథమం

**– స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అందుకుంటున్న ఏపీఎం, సంఘమిత్ర, వివో లీడర్**



**రామచంద్రపురం, మేజర్న్యూస్:** తిరుపతి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రామచంద్రపురం మండలంలోని సికె పల్లి గ్రామ సమాఖ్య నందు ప్రకృతి పద్ధతులలో పెరటి తోటల పెంపకంలో డ్వాక్రా మహిళలు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గ్రామ సమైక్యకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డును ఏపీ రాష్ట్ర గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్పర్సన్ జి నరసింహ యాదవ్, రాష్ట్ర నాయ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, డిఆర్డిఏ పిడి టీఎన్ శోభన్ బాబు డిపిఓ సుశీల దేవిలు సోమవారం వెలుగు ఏపీఎం. గురుమూర్తి,, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు గీత, సంఘమిత్ర మునీశ్వరికు అందజేశారు. ఆగస్టు 20వ తారీఖున రాష్ట్రస్థాయి అధికారులు కిచెన్ గార్డెన్ సహజ పద్ధతులలో (పెరటి తోటల పెంపకం ) సికెపల్లి గ్రామ సమైక్య లోని డ్వాక్రా మహిళలు చేపట్టిన పెరటి తోటల పెంపకాన్ని పరిశీలించారు. రాష్ట్ర స్థాయి కమిటీ సభ్యులు పెరటి తోటల పంపకంలో సికె పల్లి గ్రామ సమాఖ్య డ్వాక్రా మహిళలు విషరహితమైన నాణ్యమైన కూరగాయలను, ఆకుకూరలను పండిస్తున్నారని ఆ మహిళలను అభినందించారు. సికె పల్లి గ్రామ సమాఖ్య కు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అవార్డు రావడం పట్ల మండల సమాఖ్య సభ్యులు, సంఘమిత్రలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, డ్వాక్రా మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

## పులి శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు డెహ్రాడూన్ ఆర్మీ యూనిట్ సభ్యులు సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** డెహ్రాడూన్ ఆర్మీ యూనిట్ డైమండ్ సెలబ్రేషన్ లో భాగంగా దేశ రక్షణ కొరకు తమ సేవలను అందించి రిటైర్డ్ అయిన మాజీ సైనికులను, వారి కుటుంబ సభ్యులను డెహ్రాడూన్ కు పిలిపించి వారు దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ చరిత్ర పుటల్లో నిలిచిపోతాయని అభినందిస్తూ వారిని, వారి కుటుంబాన్ని పుష్కారాలతో సన్మానించారు. అందులో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోవున్న శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన పులి శ్రీకాంత్ కుటుంబాన్ని డెహ్రాడూన్ పిలిపించి, దేశానికి అందించిన సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారి కుటుంబాలను డెహ్రాడూన్ దగ్గరగా ఉన్న హరిద్వార్, రిషికేష్ పుణ్యక్షేత్రాలను దర్శించడానికి ఆర్మీ యూనిట్ ఏర్పాటుచేసి వారికి సకల గౌరవాన్ని కల్పించింది. ఈ సందర్భంగా మాజీ సైనికులు పులి. శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ విధంగా మాజీ సైనికులు పిలిపించి వారి సేవలను గుర్తిస్తూ ఇచ్చిన గౌరవాన్ని ఎప్పటికీ మరువలేమని చెప్పారు. తమను ఈ విధంగా పిలిచి మాజీ సైనికులను వారి కుటుంబాలను గౌరవించిన యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ అలావత్ కి, లెఫ్టినెంట్ కల్నల్. అజయ్ కుమార్ కి, సుబేదార్. మేజర్ అనిల్ , అప్పలరాజు, గ్లోరియస్ టు కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా మాజీ సైనికులు తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

# నేడు, రేపు తిరుపతిలో జరగనున్న జాతీయ సహకార వర్క్‌షాప్‌కు ఏర్పాట్లు పూర్తి

**లైజన్ అధికారులు వారికి కేటాయించబడిన విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నేడు రేపు తిరుపతిలోని తాజ్ హోటల్ వేదికగా జాతీయ సహకార మంత్రిత్వ శాఖవర్క్‌షాప్ నిర్వహణ జరగనున్నదని ఏర్పాట్లన్నీ పకడ్బందీగా చేయడం జరిగిందని కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ సహకార మంత్రిత్వ శాఖ వర్క్‌షాప్ నిర్వహణ జరగనున్నదని ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తయ్యాయని, సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి సహకార మంత్రిత్వ శాఖ తీసుకున్న వివిధ కార్యక్రమాల అమలుపై సమీక్షించడానికి త్రైమాసిక సమావేశం జరుగుతుందని, ఈ సమీక్ష సమావేశానికి జాతీయ సహకార మంత్రిత్వశాఖ సెక్రటరీ ఆశిష్‌కుమార్ భుటాని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్, జాయింట్ సెక్రటరీ సిద్ధార్థ్ జైన్, ఆంధ్ర రాష్ట్రాలు స్పెషల్ చీఫ్ సెక్రటరీ అగ్రికల్చర్ అండ్ సెరికల్చర్ కోఆపరేషన్ మార్కెటింగ్ బి.రాజశేఖర్, సహకార కమిషనర్ ఏ.బాబు, సహకార శాఖ కార్యదర్శులు సహకార సంఘాల రిజిస్ట్రార్‌లతో సహా అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల నుండి సహకార శాఖ సీనియర్ అధికారులు, కీలకమైన జాతీయ స్థాయి సహకార సంస్థల ప్రతినిధులు సహకార శాఖ (గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) అధికారులు హాజరవుతారని, రెండు రోజుల పాటు జరగనున్న జాతీయ సహకార వర్క్‌షాప్‌ను తిరుపతి జిల్లా యంత్రాంగం ఎలాంటి ఒడిదిడుకులు లేకుండా సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు కృషి చేయాలన్నారు.

# వైభవంగా పౌర్ణమి గరుడసేవ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో మంగళవారం రాత్రి పౌర్ణమి సందర్భంగా గరుడ వాహన సేవ వైభవంగా జరిగింది. రాత్రి 7 గంటలకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, బోర్డు సభ్యులు నరేష్, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







# సుబ్రమణ్యం నాయుడు కుటుంబానికి అండగా ఉంటా

**డీసీఎంఎస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం నాయుడుకు నివాళి అర్పించిన మంత్రి లోకేష్**

**కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి నారా లోకేష్**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** దివంగత నేత నారా రామ్మూర్తి నాయుడు విస్తర కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖ ఐటి మంత్రి నారా లోకేష్ బాబు ఉమ్మడి చిత్తూరు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ దివంగత నాయకుడు సుబ్రమణ్యం





నాయుడుకు ఘనంగా నివాళి అర్పించారు. సోమవారం అర్ధరాత్రి నారావారిపల్లికి చేరిన మంత్రి నారా లోకేష్ బాబు మంగళవారం ఉదయం నారావారిపల్లి నుండి రోడ్డు మార్గాన పనపాకంకు ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చేరుకున్నారు. గడ్డంవారిపల్లెలో ఉన్న సుబ్రహ్మణ్యంనాయుడు నివాసానికి వెళ్లి ముందుగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన సమాధి వద్దకు వెళ్లి పుష్పాంజలి ఘట్టించారు. గ్రామస్థులను మంత్రి లోకేష్ బాబు ఆప్యాయంగా పలకరించారు. ప్రజల నుండి అర్జీలు మంత్రి నారా లోకేష్ స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత సుబ్రహ్మణ్యం నాయుడు మరణించడం తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు అని తెలిపారు. పల్లినేని సుబ్రమణానాయుడు కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. మంత్రి లోకేష్ బాబుతో పాటు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కూడా సుబ్రమనాయుడు చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి నివాళి అర్పించారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు ( బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# సూపర్ జీఎస్‌టీపై అవగాహన కార్యక్రమాలు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** సూపర్ జీఎస్‌టీ– సూపర్ సేవింగ్స్ కార్యక్రమములలో భాగంగా జీఎస్‌టీ 2.0 సంస్కరణలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించండి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలపై మాసాంతపు కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయండి ఆదేశించారు. ఈ మేరకు ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి అవగాహన కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లాలో ప్రముఖ కూడళ్ల వద్ద, మండల స్థాయిలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. నియోజకవర్గ స్థాయిలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ఎగ్జిబిషన్లు స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈరోజు, రేపు, సాధారణ విద్య, ఉన్నత విద్య శాఖల ఆధ్వర్యంలో విస్తృతంగా పాఠశాలలో, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. వ్యవసాయ




అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ట్రాక్టర్, ర్యాలీల ద్వారా గ్రామాలలో, మండలాలలో రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమలు, చేనేత శాఖలు వర్క్‌షాప్‌లు నిర్వహించాలన్నారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణపైన, వివిధ వైద్య సేవల పైన, ఆరోగ్య బీమాపై, ఏజెంట్లతో, డాక్టర్లతో, ఆర్ఎంపీ డాక్టర్లతో ప్రజల భాగస్వామ్యంతో సమీక్ష సమావేశం నిర్వహించి, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. రాబోయే కాలంలో ప్రజలు ఎక్కడ కూడా నీటికి ఇబ్బంది పడకూడదు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో తిరిగి తాగునీటి సమస్యను గుర్తించి వాటిని పరిష్కరించి దిశగా మీరు కృషి చేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు పంచాయత్ సెక్రటరీపై ఆధారపడకుండా మీరు క్షేత్రస్థాయిలో తిరగాలని, అలాగే నీటి పైపులైన్లు పరిశీలించి పగిలిన పైపులను మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. ఓవర్‌హెడ్ ట్యాంక్ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు, అక్టోబర్, నవంబర్ నెలలో జిల్లాలో వర్షాలు పకృతి వైపరీత రూపంలో వస్తాయని తెలిపారు, ఆ సమయంలో ప్రజలు డెంగీ, మలేరియా, బారిన పడకుండా, జిల్లా వైద్యశాఖ, మున్సిపాలిటీ శాఖ, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. జీఎస్టీ 2.0 వల్ల కలిగే లాభాలపై జిల్లా, మండల స్థాయి డాక్యుమెంటేషన్ తయారుచేసి ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు
సూళ్లూరుపేట నియోజకవర్గం :
1.నాయుడుపేట

కె.సురేష్‌బాబు ( బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## జీఎస్టీ 2.0 వలన దేశవ్యాప్తంగా సామాన్య వినియోగదారులకు గొప్ప ఊరట

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ కామర్స్ విభాగముతో కలిసి జిఎస్టి 2.0 పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. తదుపరి జీఎస్టీ 2.0 అంశము మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.




ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిత్తూరు జిల్లా జిఎస్టి నోడల్ ఆఫీసర్ సురేష్ బాబు మాట్లాడుతూ అమల్లోకి వచ్చిన జీఎస్టీ 2.0 సామాన్య వినియోగదారులకు అత్యంత ఊరట కలిగించే అంశమని, ప్రతి ఒక్కరూ జీఎస్టీ 2.0 గురించి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులు రెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ 2.0 గురించి పూర్తిగా తెలుసుకోవడం వల్ల వినియోగదారుడు మోసపోకుండా ఉండగలడు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి, కామర్స్ విభాగము అధ్యాపకుడు డాక్టర్ బాబు, కార్వేటి నగరం ఎంఈఓ లు విజయ్ కుమార్, మనోజ్ కుమార్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బాలసుబ్రమణ్యం ఆచారి, అధ్యాపకులు లతా, సుబ్బారావు, హరిబాబు, కార్తీక్, విశ్వనాథరెడ్డి, భార్గవి, మీనా, జోగి ప్రసాద్ మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి పాలు పెరుగు తేనె చందనం పసుపు కొబ్బరి నీళ్లతో అభిషేకించారు.



భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయం దర్శించుకున భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, కమిటీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వినయ్, గోవింద స్వామి, తులసి, సెల్వి అమరావతి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళ వారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

## ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమంలో తలపా దామోదరం రెడ్డి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:** రాహుల్ గాంధీ పిలుపు మేరకు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి, డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆదేశాలతో శ్రీకాళహస్తి మండలం విశాలాక్ష్మి నగర్ నందు ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమం పై ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో స్వతంత్ర సంస్థ అయినటువంటి ముఖ్య ఎన్నికల కమిటీ( చీఫ్ ఎలక్షన్ కమిషన్) చేస్తున్నటువంటి అవకతవకలను ప్రజలకు చేరువ చేయు కార్యక్రమమే ఓట్ చోర్ గద్దిచోడ్ అని రాబోవు రోజుల్లో ప్రజలు స్వచ్ఛందంగా ఇటువంటి అవకతవకలపై పూర్తి వ్యతిరేకతను తెలిపే రోజులు చాలా తొందరలోనే ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, బద్రి, మహేష్, తరుణ్, అరుణ్, చంద్రు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మ సేవలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం రామానుజ పల్లి గ్రామంలో మంగళవారం స్థానిక ప్రజలు గంగమ్మ కొలుపును అత్యంత వైభవంగా జరుపుకున్నారు. గ్రామం ప్రజలు ఆహ్వానం మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కొలుపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా రామానుజ పల్లి గ్రామంలో గంగమ్మ ఆలయం వద్దకు చేరుకోగానే స్థానిక ప్రజలు అత్యంత వైభవంగా స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి పూలమాలలు వేసి శాలవుల కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం గంగమ్మ ఆలయం వద్దకు తీసుకుని వెళ్లి అమ్మవారు దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ పూజారి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి అమ్మవారి పసుపు కుంకుమ తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని స్థానిక ప్రజలు గడపగడపకు ప్రచారాన్ని తలపెట్టే విధంగా ప్రతి ఇంటికి అతన్ని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో శ్రీకాళహస్తి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఏర్పేడు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టి ఏర్పేడు మండలం ఇంచార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, కూనాటి వెంకటేష్ యాదవ్, కూనాటి మనోహర్ యాదవ్, కూనాటి మోహన్ యాదవ్, కూనాటి వెంకటరమణ యాదవ్, కూనాటి హరి యాదవ్, గజ్జి వాసు యాదవ్, చింత వెంకటేష్ యాదవ్, బాపన పెంచలయ్య, కలపాటి చంద్ర, కూనాటి కోటీశ్వరరావు యాదవ్, చింత పాండురంగయ్య యాదవ్, చింత బాబు యాదవ్, ఉదయగిరి సుధాకర్, ఒళ్ళు చెంచురామయ్య, శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాలంటీర్ వింగ్ అధ్యక్షుడు రంగినేని చెంచయ్య నాయుడు, ఇనగలూరు సర్పంచ్ చెలికం నాగరాజు రెడ్డి, శ్రీకాళహస్తి మండలం వైయస్సార్ కాంగ్రెస్



పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు, రెడ్డిపల్లి సర్పంచ్ వెంపల్ల సురేంద్ర యాదవ్, ఏనుగారి నాగ భూషణ్ యాదవ్, శ్రీకాళహస్తి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పుల్లూరు గురునాథం రెడ్డి, కూనాటి చెంచయ్య యాదవ్, మద్దు గురవ యాదవ్, ముద్దుమూడి సింగమల గురవయ్య, మనమాసి ప్రసాద్ యాదవ్, ఎల్లంపల్లి శంకర్ యాదవ్, తిమ్మవరం శేఖర్ యాదవ్, బివి పురం సర్పంచ్ బిల్లు చంద్రబాబు యాదవ్, బిల్లు జయరామయ్య యాదవ్, శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పబ్లిసిటీ విభాగం అధ్యక్షుడు బంగారు దిలీప్, ఊరందూరు నవీన్, ఊరందరు పవన్ గౌడ్, యానాది శివకుమార్, అద్దంకి నరేష్ నాయుడు, కొత్తూరు మురళి నాయుడు, కుంటు పూడి కోటేశ్వరరావు, కుంటు పూడి సర్పంచ్ కిరణ్ రాయల్, కుంటిపూడి సురేంద్ర రాయల్, శ్రీకాళహస్తి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి వెంకటేశ్వర్లు నాయుడు, ముద్దుమూడి సర్పంచ్ రవి శేఖర్ బాబు, కూనాటి హరి యాదవ్, వెలంపాడు నరసింహారెడ్డి, శ్రీకాళహస్తి మండలం శ్రీకాళహస్తి మండలం వైస్ ఎంపీపీ అక్కుపల్లి భానుమూర్తి యాదవ్, బిల్లు చెంచయ్య యాదవ్, ప్రసాద్ నాయుడు, లవకుమార్ నాయుడు, జడపల్లి జయచంద్ర, సీతారాంపేట గంగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చేగువేరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** చేగువేరా ఫౌండేషన్, రాయల్ క్రికెట్ క్లబ్ అద్వర్యంలో క్రికెట్ పోటీలను ఎంఎల్‌సి మేరిగ మురళీధర్ ప్రారంభించారు.మంగళవారం ఉదయం గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషా రెడ్డి ప్రభుత్వ స్టేడియంలో చేగువేరా ఫౌండేషన్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రెండ్ షిప్ కప్ క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మేరిగ మురళీధర్ మాట్లాడుతూ క్రీడాకారుల కోసం క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలన్నారు. గెలుపోటములు సహజమని తెలిపారు. చేగువేరా ఫౌండేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మండ్ల సురేష్ బాబును కొనియాడారు. ఇంకా ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు మనపాటి రవీంద్ర క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మునిగిరీష్, సురేష్ బాబు, హాకీ కోచ్ దీపక్ ఆకాష్, ఎం రాజేష్ కుమార్, నజీర్, కిషోర్, నందవరం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.






## సీజేఐపై దాడి దేశానికే అవమానకరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై మతోన్మాధుల ముసుగులో జరిగిన దాడి దేశానికే అవమానకరమని ఎస్వీయూ విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ మేరకు మంగళవారం వర్సిటీలోని ఎంబీఏ కళాశాల ఎదుట ప్లేకార్డులు చేతబూని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విశ్వవిద్యాలయాల కో-కన్వీనర్ అశోక్ కుమార్, చిన్న, నేషనల్ లా అధ్యక్షుడు సుందర్ రాజు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. సనాతన వాదులు పెట్రేగిపోతున్నారని, సుప్రీం కోర్టు ఆవరణంలోనే సీజేఐ మీదనే దాడి జరగడం హేయమయినా చర్యగా అభివర్ణించారు. దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయ విద్యార్థుల మద్దతు సీజేఐ గవాయ్ కు ఉందని, రాజ్యాంగ విలువలను దెబ్బతీయాలనే ప్రయత్నం చేస్తే క్షమించమని హెచ్చరించారు. మతోన్మాద శక్తులు నశించే వరకు దేశ ప్రజలను ఐక్యం చేసి పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు నరసన్న, మోహన్, కుమార్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## చెవిరెడ్డి బెయిల్ కోసం మల్లయ్యకు మొక్కలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రాపురం మద్యం అక్రమ కేసులో అరెస్ట్ అయిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి త్వరగా బెయిల్ రావాలని కోరుతూ అనుపల్లి పంచాయితీ యూత్ ప్రెసిడెంట్ బోడి రెడ్డి హేమంత్ కుమార్ రెడ్డి, ఆధ్వర్యంలో శ్రీబుగ్గ మల్లేశ్వర స్వామి ఆలయంలో మల్లయ్య కు 516 కొబ్బరికాయలు కొట్టి, స్వామివారిని ఆరాధించారు. మంగళవారం పంచాయతీ యువకులు కలిసి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజల సేవ కోసం తిరిగి రావాలని, సత్యం విజయం సాధించాలి అంటూ గట్టిగా నినాదించారు. యూత్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ, చెవిరెడ్డి అన్యాయంగా ఇరికించబడ్డారు. ఆయన సేవలు తిరుపతి జిల్లా అభివృద్ధిలో మైలురాళ్లుగా నిలిచాయి. ప్రజల మద్దతు ఆయనతోనే ఉందని, ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించి, కడిగిన ముత్యంలా బయటకు రావాలని యువకులు అభిలాషించారు. కార్యక్రమంలో, మార్కొండ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బాబు రెడ్డి, రమేష్ రెడ్డి, కుమార్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, భూపతి రెడ్డి, నరేష్ రెడ్డి, హేమశేఖర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, భరత్,వెంకటేష్, సతీష్, మహేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన

**గూడూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కుందాం నందు "8వ రాష్ట్రీయ పోషణ మాసం" కార్యక్రమాన్ని సిడిపిఓ ఎస్‌కె మహబూబి పాల్గొన్నారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తల్లి పాలు ప్రాధాన్యత ప్రతి ఒక్కరూ గుర్తించి బిడ్డకు ఇవ్వాల్సిన ఆవశ్యకతను వివరించారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే బిడ్డకు పాలు పట్టాలని సూచించారు. అదే విధంగా ఈ కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెక్టార్ కేంద్రాల్లో నిర్వహించ బడ తాయని ఆమె తెలియజేశారు. స్థానికంగా లభించే కాయగూరలు, ఆకు కూరల ప్రయోజనాలు, ప్రాధాన్యత వివరించారు. స్థూలకాయ నివారణకు నూనె వినియోగం తగ్గించాలని, బాల్య దశ సంరక్షణ మరియు విద్య – పోషణతో పాటు చదువు అవసరం, శిశు మరియు చిన్న పిల్లల (ఐ.వై.సి.యఫ్) శిశు మరియు చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు, స్థానికానికి మద్దతు గ్రామీణ శక్తికి మార్గం పోషణకు మార్గం, డిజిటలైజేషన్ కోసం – సర్వం సమన్వయ చర్యలు మరియు డిజిటలీకరణ ద్వారా సమగ్ర పోషణ బలమైన అడుగని, గర్భిణీలకు బాలింతలకు పనులకు గ్రామాలలోని యువతకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ చెంచులక్ష్మి, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా సమాగ్రి పంపిణీ



**గూడూరు, మేజర్‌న్యూస్:** జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నందు రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో హాకీ క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. మంగళవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ వెస్ట్ క్లబ్ విద్య, వైద్యం మీద అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే రొటేరియన్ కె శ్రీనివాస రావు దాతృత్వంతో క్రీడా సామాగ్రి ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లసిరి గోపాల్ రెడ్డి, రామ్మోహన్ రావు, వాసు గౌడ్, సనత్ కుమార్ రెడ్డి, కోట కృష్ణ, పి ఈ టి భాస్కర్, పెంచలయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విమానాశ్రయంలో నారా లోకేష్ ను కలిసిన సింగంశెట్టి సుబ్బరామయ్య



**తిరుపతి, మేజర్‌న్యూస్:** రేణిగుంట విమానాశ్రయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య సోమవారం అర్ధరాత్రి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. అనంతరం నారా లోకేష్ తన చిన్నాన నారా రామ్మూర్తి నాయుడు సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొనేందుకు నారావారిపల్లెకు బయలుదేరి వెళ్లారు.

## ప్రధాన న్యాయమూర్తిపై దాడి హేయం



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు భారత ప్రధాన న్యాయమూర్తి డి రామకృష్ణ గవాయ్ పై జరిగిన దాడి హేయమయిందని తిరుపతి జిల్లా తెలుగు దేశం పార్టీ ఎస్.సి.సె.ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు యాగాని బెన్నీ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానంలో ఉండే ప్రధాన న్యాయమూర్తి పైనే దాడి జరిగితే సాధారణ ప్రజలకు ఏమి రక్షణ ఉంటుందని,ఈ దాడితో యావత్తు భారతం ఆందోళనకు గురైందన్నారు. ఇది భారత రాజ్యాంగం పై దాడిగా అభివర్ణించారు. ఇటువంటి చర్యలు జరగకుండా చూసుకోవాలని దాడికి పాల్పడిన వ్యక్తి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత ఆలోచన విధానాలతో స్వతంత్ర ప్రతిపత్తి కలిగినటువంటి న్యాయవ్యవస్థ పైన న్యాయమూర్తుల పైన దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రజాతంత్ర వాదులు ఈ దాడిని ముక్త కంఠంతో ఖండించాలన్నారు.

## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై పాఠశాలల్లో అవగాహన కార్యక్రమం



**పలమనేరు మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం సంస్కరణలో భాగంగా చేపట్టిన సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ లో విద్యారంగం స్టేషనరీ వస్తువులపై ఏ విధంగా పన్ను ఉపశమనం పొంది ఏ వస్తువుల పైన ధర తక్కువ అవుతుంది. అనే విషయంపై మండలంలో అన్ని యాజమాన్యం పాఠశాలలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అనే అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారులు పలమనేరు పట్టణంలోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని పి. లీలారాణి, మాట్లాడుతూ.... వినియోగదారులకు ఏ విధంగా ధనము పొదుపు చేసుకొనవచ్చును అనే అంశంపై ప్రతి పాఠశాలలో ఈ రోజున మూడు గంటల నుంచి 5 గంటల వరకు పోటీలను నిర్వహించవలసి ఉంటుంది .ఇవి అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలలో నిర్వహించాలని ప్రతి పాఠశాలలో ప్రతి తరగతిలో జీఎస్టీ 2.0 సంస్కరణలపై 45 నిమిషాలు సోషల్ ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేయాలని తెలిపారు. ఈ జీఎస్టీ శాఖ అందించిన తెలుగు, ఇంగ్లీష్ టాపిక్స్ పాయింట్స్ ను ఉపయోగించి చెప్పాలని ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు వీడియోలు సేకరించి కార్యక్రమం అయిన తర్వాత జిఎస్టి చాంపియన్ కి పంపాలని ఈ జీఎస్టీ ఛాంపియన్ ఎస్ జి ఎస్ యాప్ లో అన్ని వివరాలను అప్లోడ్ చేయాలని సూచించడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారిసి.బాల సుందరం మాట్లాడుతూ.. పిల్లల్లో అవగాహన రావడానికి చిత్రలేఖనం,వ్యాసరచన పోటీ జరపాలని,ఈ పోటీలలో జీఎస్టీ 2.0 సంస్కరణల అన్ని రకాల ప్రయోజనాలు గృహాలకు లభించే లాభాలు విద్యారంగానికి లాభాలు నిర్వహించాలని తెలియజేయడం జరిగింది.చివరగా ప్రతి పాఠశాలలను మొదటి రెండవ మూడో బహుమతులు ఇవ్వాలని విజేతలకు సర్టిఫికెట్లు అందజేయాలని ఇవి అన్ని పత్రాలు జీఎస్టీ ఛాంపియన్ తో కలిసి సిద్ధం చేయాలని ప్రతి పాఠశాలలో రెండు విభాగాలలో మొదటి రెండవ మూడవ స్థానాల్లో వచ్చిన వాళ్ళ యొక్క డేటాను మండల విద్యాశాఖ ఆఫీసులో చేర్చాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులతో పాటు మండల ఇన్చార్జ్ ఎంపీడీవో వినోద, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ జీఎస్టి హరి ప్రసాద్, మున్సిపల్ స్టాఫ్ పాక్రుద్దీన్, మున్సిపల్ ఇంచార్జ్ సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన చౌడేపల్లిలో ఘనంగా వాల్మీకి జయంతిని నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని వాహనంపై ఉంచి ఊరంతా ఊరేగించారు. జ్యోతి యువకుల సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటలు, చెక్కభజనలు పంటి కార్యక్రమాలతో ఊరంతా ఊరేగించారు. వాల్మీకులను ఎస్టీల జాబితాలో వచ్చేస్తాదని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వాల్మీకులు పాల్గొన్నారు.

## జిఎస్టి తగ్గింపుతో అన్ని వర్గాల్లో హర్షాతిరేకాలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం వస్తు , సేవల పన్నును రెండు రకాలకు తగ్గించడంతో అన్ని వర్గాల్లో హర్షాతిరేకాలు వెల్లి విరుస్తున్నట్లు జీఎస్టీ అధికారి ముక్కంటి శ్రీనివాసులు అన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై పట్టణంలోని ఆర్ పి



బి ఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ గతంలో జీఎస్టీ ఐదు రకాలుగా ఉండేది అన్నారు. ప్రస్తుతం ఆపన్నులను రెండు రకాలుగా కుదించడంతో అన్ని వర్గాలకు ఆదా అవుతున్నట్లుగా పేర్కొన్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం పన్నులు తగ్గించడం శుభ సూచికమన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, ఎంపీడీవో పెంచల శ్యామ్, ఎంఈఓ బాలయ్య, రవిచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామాయణం అందించిన మహర్షి వాల్మీకి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నైతిక ఆధ్యాత్మిక సూత్రాల మేలవింపుతో రామాయణ కావ్యాన్ని అందించిన మహాకవి మహర్షి వాల్మీకి అని ప్రిన్సిపల్ డా.తిరుమల నారాయణమ్మ అన్నారు. శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో సింగపూర్ తెలుగు సమాజం, సింగపూర్, మలేషియా తెలుగు సంఘం, మలేషియా వారితో కలిసి మంగళవారం వాల్మీకి జయంతిని అంతర్జాతీయ స్థాయిలో ఆన్లైన్ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.తిరుమల నారాయణమ్మ హాజరై రత్నాకరుడు అనే సామాన్య బోయవాడు రామనామ మంత్ర జపంతో వాల్మీకి మహర్షిగా మారారన్నారు. పితృవాక్య పరిపాలన, ప్రజాపాలన, కుటుంబ గౌరవం అనే అమూల్యమైన అంశాల సహకారంను రామాయణం అందిస్తుంద న్నారు. ఇందులో ప్రధాన వక్త రామాయణ హరినాథ్ రెడ్డి రామాయణాన్ని చదివిన వారికి తల్లిదండ్రుల వాత్సల్యం అర్థమవుతుందని అన్నారు. తెలుగు విభాగాధిపతి డా. కృష్ణవేణి మాట్లాడుతూ ఆదికవి వాల్మీకి రచించిన రామాయణం ధార్మిక కావ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సింగపూర్ శ్రీనివాసుల రెడ్డి, జ్యోతి, మలేషియా డా. అచ్చయ్య కుమారులతో పాటు 25 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు, కళాశాల అధ్యాపకులు డా.కస్తూరి, డా.శోభ, డా.అన్నమ్మ, డా.పద్మిని, డా.విజయకుమారి, డా.జయశ్రీ డా.శిరీషలతో పాటు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.



# జిఎస్టీ తగ్గింపు ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** రైతాంగానికి ప్రోత్సహించే దిశగా వ్యవసాయ అనుబంధ రంగాలకు ఉపయోగించే వస్తువులు పనిముట్లు కొనుగోలు పై భారీ మొత్తంలో జీఎస్టీ తగ్గించడమే కాక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మరింత అండగా ఉంటాయని గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ అన్నారు. కార్వేటినగరంలో స్థానిక వేణుగోపాలస్వామి ఆలయం నుండి గాంధ్ర మెట్టకూడదు వరకు ర్యాలీ మరియు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన అనంతరం ట్రాక్టర్ ఎక్కి డ్రైవ్ నిర్వహించారు. ప్రతి దుకాణం కి వెళ్లి ప్రభుత్వ జీఎస్టీ పై కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ రైతన్ననికి భారీ ప్రయోజనం చేకూర్చేందుకు ఆలోచన చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న వ్యవసాయ అనుబంధ రంగాలకు ఉపయోగించే వస్తువులు పనిముట్లు 13 శాతం 7% స్లాబ్ లను సవరించి ఒకే స్లాబ్ గా ఐదు శాతం జీఎస్టీకి తగ్గించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇది వరకే ఉన్న జీఎస్టీ విధానంలో సంస్కరణలు తీసుకొచ్చి జీఎస్టీ 2.0 ను ప్రవేశపెట్టిందన్నారు. రెండు స్లాబ్లు విధానంతో పన్నుల విధానం మరింత సులభతరం అయిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా సామాన్య ప్రజలు వాడే నిత్యవసర ధరలు చాలా వరకు తగ్గింది అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు మరియు రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, బీజేపి నాయకుడు రాజేంద్ర, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు డైరెక్టర్ నాగేశ్వరరాజు, సింగిల్ విండో అధ్యక్షులు జనార్దన్ రాజు, బీసీ సెల్ నాయకుడు రవి యాదవ్, ఎమ్మెల్యే తమ్ముడు రాజా, ఇందిరా అరుణ, హేమంత్ రెడ్డి అన్నమలై, సురేష్ , జగన్నాథం, రాజేందర్ రెడ్డి, గోవింద సామి, చంగల్ రాయుల ,ఎంపీడీవో చంద్రమౌళి, డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్ యాదవ్, ఈవో నాగరత్నమ్మ, సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు వైద్య సిబ్బంది వివిధ మండలాలు నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ, బిజెపి పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. సి ఐ హనుమంతప్ప గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అత్యవసర వైద్య సేవలు
# అందించడమే లక్ష్యం

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** అత్యవసర వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా జిల్లాలో పాత అంబ్యులెన్స్‌ల స్థానంలో కొత్త అంబ్యులెన్స్ లు తీసుకురావడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం ప్రాంగణంలో కొత్త అంబ్యులెన్స్ ను జిల్లా కలెక్టర్ డిసి హెచ్ ఎస్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రధాన ఆసుపత్రికి సంబంధించి పాత బడిన అంబు లెన్స్‌ల స్థానంలో కొత్త అంబ్యులెన్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఐటిసిఎల్ ద్వారా కార్పొరేట్ సోషల్ రెస్పాంసబిలిటీ కింద త్వరలో మరొక అంబ్యులెన్స్ రానున్నదని, దీనితో అంబ్యులెన్స్ ల సంఖ్య 4కు పెరుగుతుందన్నారు. అత్యవసర వైద్య చికిత్స మరియు రెఫరల్ ల కొరకు వేలూర్, తిరుపతిలోని ఆసుపత్రులకు రోగులను సరియైన సమయంలో తీసుకువెళ్లడానికి అంబ్యులెన్స్ లు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, డిఎంఅండ్‌హెచ్ఓ డా. సుధారాణి, డిసిహెచ్ఎస్ పద్మాంజలి, మెడికల్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ ఉషా, ఐటీసీ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీయూష్ మిట్టల్, ఆపరేషన్స్ సూరజ్ కుమార్ పట్నాయక్, జి ఎం ఎల్ పి సతీష్ వెర్నేకర్,, కైలాష్ కాంత్, చిత్తూరు ఐటీసీ ఎల్ పి జి బాట్లింగ్ ప్లాంట్ ఇంఛార్జ్ బి రామారావు, చిత్తూరు ఐటీసీ పిఎల్ టెర్మినల్ ఇంచార్జి అరుణ్ ప్రసాద్ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే
## భగవద్గీత అభ్యసించాలి

**శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎంముని కృష్ణారెడ్డి**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** భగవద్గీత మకరందాన్ని విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు అభ్యసించాలని శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం పెరిమిడి రఘు కుమారుడు సాయి తేజ కి భగవద్గీత మకరందాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లెంబాకం మునికృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే భగవద్గీత ను అధ్యయనం చేయటం వల్ల విద్యార్థులకు ఉత్తమ క్రమశిక్షణతో పాటు నేటి సమాజంలో ఉన్న జీవనశైలి విధానంపై సరేన అవగాహన ఉంటుందని. చిన్ననాటి నుంచే భగవద్గీతను అధ్యాయం చేయటం వల్ల ప్రతి సమస్యకు భగవద్గీత సరైన మార్గం చూపుతుందన్నారు. విద్యార్థులకు తెలుగులో చదివే విధంగా భగవద్గీతను హైందవ వారి సౌజన్యంతో బొమ్మలతో కూడిన భగవద్గీతను త్వరలో అందుబాటులో తెస్తామని తెలిపారు.అనంతరం సాయి తేజ మాట్లాడుతూ నాకు చిన్ననాటి నుంచే గ్రంధాలు చదవడం ఆసక్తి ఎక్కువ అన్నారు. భగవద్గీత చదవాలన్న కోరికను తమ ద్వారా భగవద్గీతను అందుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో పెరిమిడి రఘు.పెరిమిడి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాయలసీమ రంగస్థలం కళాకారులు ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం స్విమ్స్ కూడలిలోని వాల్మీకి మహర్షి విగ్రహానికి పుష్పమాలలు అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోపీనాథ్ రెడ్డి వాల్మీకి మహర్షి చూపించిన సనాతన ధర్మ మార్గం, నైతికత, ధైర్యం, ధర్మబద్ధత నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్రపు హనుమంతరావు, కళాకారులు చంద్రబాబు నాయుడు, సుబ్రమణ్యం రెడ్డి, శాంబోలా హరినాథ్, సురేష్ స్వామి, నాగరాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# ఘనంగా గోవిందరాజులు జయంతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ వైస్ చాన్సలర్ ఎస్ గోవిందరాజులు జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వియూ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నేతలు ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వియు నాన్ టీచింగ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.





# లాక్రోస్ క్రీడలో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థినిలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కర్నూల్ వేదికగా ఈనెల 4, 5వ తేదీలలో జరిగిన సౌత్ జోన్ సీనియర్ లాక్రోస్ ఛాంపియన్ షిప్– 2025లో పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినిలు ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. జమ్ము కాశ్మీర్ వేదికగా నవంబర్ 28వ తేదీ నుంచి జరగనున్న జాతీయ స్థాయి ఛాంపియన్ షిప్కు అర్హత సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన కే శశిరేఖ, సౌమ్య, పూజితలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయి తీసుకెళ్లిన విద్యార్థులు ప్రశంసనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీడీ సాయి సుమతి, అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మహర్షి వాల్మీకి జయంతిని పెద్దపంజాణి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎంపీపీ రెడ్డప్ప మాట్లాడుతూ వాల్మీకి మొట్టమొదటి కవి అని పేర్కొన్నారు. మానవ చరిత్రలో కవిత్వం యొక్క గొప్పతనాన్ని, శక్తిని ప్రపంచానికి తెలియజేశారన్నారు.వాల్మీకి జయంతిని జరుపుకోవడం అంటే, ఆయన రచించిన రామాయణంలోని విలువలయిన సత్యం, ధర్మం, ప్రేమ, త్యాగం వినయం అని మానవ జీవితంలో ఆచరించడానికి సంకల్పం తీసుకోవడమని చెప్పారు. రామాయణం నిత్యం చదివేవారికి, వినేవారికి వాల్మీకి మహర్షి యొక్క జ్ఞానం, శాంతి మరియు మార్గదర్శకత్వం ఎల్లప్పుడూ లభిస్తాయని పలువురు వక్తలు వివరించారు.ఎంపీపీ ఎన్. రెడ్డెప్ప .ఈ కార్యక్రమంలో పలమనేరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కె. రాజన్న, పెద్దపంజాణి ఎంపీడీఓ బాలాజీ, తహసీల్దార్ హనుమంతు, స్థానిక నాయకులు మురహరి రెడ్డి, సుధాకర్ రెడ్డి , లింగాపురం సర్పంచ్ రుద్ర మూర్తి, వాల్మీకి బి సి నాయకులు భాస్కర, గంగన్న, చలపతి, గణపతి, ప్రభాకర్, సుబ్రహ్మణ్యం,మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం..



**చిత్తూరు(అక్టోబర్ 07),(అర్జున్ ):** చిత్తూరు నగరంలోని ఏపీ ఆర్ఎస్ మైనారిటీ గర్ల్స్ స్కూల్‌లో మంగళవారం మానసిక ఆరోగ్యం మరియు కెరీర్ అవగాహనపై ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కెరీర్ మరియు మానసిక ఆరోగ్య కౌన్సిలర్ శ్రీమతి శీలా ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.., విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని మంచి అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవడం, రోజుకు కనీసం 7–8 గంటల నిద్రపోవడం, నిత్య వ్యాయామం, యోగా, ధ్యానం చేయడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చని వివరించారు.అలాగే, ప్రతికూల ఆలోచనలను దూరంగా ఉంచి పాజిటివ్‌గా ఆలోచించడం, మిత్రులు, కుటుంబ సభ్యులతో మాట్లాడి మనసులోని భావాలను పంచుకోవడం అవసరమని సూచించారు. స్వంత సమయాన్ని కేటాయించి పుస్తకాలు చదవడం, సంగీతం వినడం, హాబీలను కొనసాగించడం ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చని తెలిపారు.మానసిక ఒత్తిడి ఎక్కువైనప్పుడు నిపుణులను, సైకాలజిస్టులను లేదా కౌన్సిలర్లను సంప్రదించడం మంచిదని ఆమె విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## మాజీ మంత్రిని కలిసిన అట్ల కృష్ణయ్య



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డిని మండలంలోని పునబాక గ్రామానికి చెందిన మండలగౌడ్ సంఘం అధ్యక్షులు, వైసీపీ పెళ్లకూరు మండల కళాకారుల విభాగ అధ్యక్షులు అట్ల కృష్ణయ్య గౌడ్ శ్రీకాళహస్తి దేవస్థానం నందు మర్యాద పూర్యాకంగా కలిశారు. వారిని శాలువాతో సత్కరించారు. అనంతరం మండలంలోని పలు రాజకీయ విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలసిన ఆర్‌సీ.మునికృష్ణ



**తిరుపతి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్‌సి.మునికృష్ణ మంగళవారం నారావారి పల్లెలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన సోదరుడు రామ్మూర్తి నాయుడు సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేశారు. చంద్ర బాబు నాయుడును పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిశారు.

## వైష్ణవి మాతకి చండీ హెూమ పూజలు

**చౌడేపల్ రూరల్, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు వైష్ణవిదేవి ఆలయంలో ఆశ్వాయిజ పౌర్ణమి సందర్భంగ చండీ హెూమం ప్రత్యంగిరా హెూమం కాలసర్ప దోషనివారణకు హెూమములు జరిగాయి. పండితులు విశ్వనాథ స్వామి హుమములు నిర్వహించారు. హెూమియెూ ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ ధర్మపత్ని శ్రావణి పాల్గొన్నారు.



## గంగమ్మ తల్లి దర్శించుకున్న చెంచయ్య నాయుడు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగినేని చెంచయ్యనాయుడు మంగళ వారం రామానుజపల్లిలోని గంగమ్మ దేవతను దర్శించుకున్నారు. గ్రామంలో జరుగుతున్న జాతరను పురస్కరించుకుని గ్రామస్తుల ఆహ్వానం మేరకు చెంచయ్య నాయుడు రామానుజపల్లి వెళ్లారు. అంద రికీ శుభం చేకూరాలని అమ్మవారిని ప్రార్థించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ కెవి రవిచంద్ర

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు సచివాలయాలను మంగళవారం రేణిగుంట మండల తూకివాకం,1 ఎలమండ్యం రేణి గుంట 5 కరకంబాడి 1 సచివాలయాలు ఎంపీడీఓ కెవి రవిచంద్ర ఆకస్మిక తనిఖీ చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సర్వేలపై సచివాలసిబ్బంది సకాలంలో పనిచేసి మెరుగుపరచాలని సిబ్బం దికి ఆదేశాలు జారీ చేశారు. అలాగే సిబ్బంది సకాలంలో విధులకు హాజర కావాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని హెచ్చరించారు.



## బోనుపల్లి గ్రామంలో ఆక్రమణలు తొలగించి బాట ఏర్పాటు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తహసీల్దారు వారి ఆదేశాలు మేరకు బోనుపల్లి గ్రామం ఎల్‌పిఎం నెంబర్ 1266 సర్వే నెంబర్ 204, 205లో ప్రభుత్వభూమి బాట ఆక్రమణ జరిగింది. ఈ భూమిని రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది సర్వే నిర్వహించి, హద్దులు నిర్ణయించి బాటను ఏర్పాటు చేసి రైతులు సమస్యను పరిష్కరించడం జరిగింది.



## నేడు మానసిక ఆరోగ్యంపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పీఎం ఉషా సహకారంతో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మహిళా వర్సిటీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. పద్మావతి మహిళా వర్సిటీ లోని సోషల్ వర్క్, సైకాలజీ విభాగం, మహిళా అధ్యయన కేంద్రం, సంయుక్త ఆధ్వర్యంలో బుధ శుక్రవారం రెండు రోజులు పాటు ఇంజనీరింగ్ కళాశాల ధృతి హాల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ శేఖర్ ఎం సంజయ్ రిసోర్స్ పర్సన్‌గా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి ఆచార్య వి.వాణి, కె.అనురాధ కోఆర్డినేటర్లుగా వ్యవహరించనున్నారు.

## 12న సాహితీవేత్తలకు గార్లపాటి పురస్కారాలు

**విశ్వశ్రీ సాహితీ సమాఖ్య అధ్యక్షుడు గార్లపాటి దామోదర్ నాయుడు**

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఈనెల 12వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డు లోని రాస్ బిల్డింగ్ నందు సాహిత్య రంగంలో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ సాహితీ వేత్తలకు, అలాగే ఉత్తమ రైతులకు గార్ల పార్టీ పురస్కార ప్రథనోత్సవం జరుగుతుందని విశ్వశ్రీ సాహితీసమాఖ్య అధ్యక్షుడు గార్లపాటి దామోదర్ నాయుడు తెలిపారు. మంగళవారం ప్రెస్‌క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశిష్ట సేవలు అందించిన సాహితీవేత్తలు నంది వెలుగు ముక్తేశ్వరరావు (ఐఏఎస్), మురిసెట్టి గోవిందు, డాక్టర్ మన్నవ గంగాధర ప్రసాద్, డాక్టర్ సురేంద్ర రోడ్డ, ఆచార్య కట్టమంచి మహా లక్ష్మి, ఉత్తమ ఆదర్శ రైతులు తారాపతి, అయ్యప్ప నాయుడులకు పురస్కారాలను అందజేసి వారినిసత్కరించుతామని ఆయన వివరించారు. ఈ పురస్కార సభకు ఆత్మీయ అతిథులుగా ఆచార్య మేడసాని మోహన్, డాక్టర్ లింగుంట్ల రమేష్ హాజర వుతారన్నారు. కావున నగరంలోని కవులు, సాహితీ వేత్తలు, రచయితలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో సమాఖ్య ఉపాధ్యక్షుడు మల్లేశ్వరరావు, కార్యదర్శి ఆముదాల మురళి, జాయింట్ సెక్రటరీలు ఏనుగు అంకమనాయుడు, వేమూరి జయరాం ప్రసాద్, కోశాధికారి మన్నవ గంగాధర ప్రసాద్, సహాయ కార్యదర్శి డాక్టర్ నేమిలేటి కిట్టన్న పాల్గొన్నారు.




## 20న శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబరు 20 తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి నాడు ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి వారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

**ఆర్జిత సేవలు రద్దు...** దీపావళి ఆస్థానం కారణంగా అక్టోబరు 20న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.

## తిరుపతి కార్పెంటర్స్ సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం




**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తిరుపతి కార్పెంటర్స్ (వడ్రంగి) సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు కమిటీ ప్రధాన కార్యదర్శి వెలిగరం కుప్పాచారి తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమిటీ గౌరవాధ్యక్షుడిగా పి.బలరాం రెడ్డి, అధ్యక్షుడిగా కె.వి.రత్నం ఆచారి, ఉపాధ్యక్షుడిగా జిఆర్.బాబు ఆచారి, ప్రధాన కార్యదర్శిగా వెలిగరం కుప్పాచారి, కోశాధికారిగా జి.ఆర్ దేవరాజులు ఆచారి, గౌరవ సలహాదారుగా ఎస్.మురళి ఆచారి, సభ్యులుగా పి.భాషతో నూతన కమిటీ ఎన్నుకున్నట్లు ఆయన వివరించారు. ఈ కమిటీని అధ్యక్షుడు కెవి.రత్నం ఆచారి, పి.అంబికా పతి ఆచారి రాష్ట్ర కార్పెంటర్స్ ఉపాధ్యక్షుడు ఆధ్వర్యంలో ఈ కమిటీని నియమించడం జరిగిందన్నారు. ఈ కమిటీ రెండున్నర సంవత్సరాల పాటు కొనసాగుతుందని, కమిటీ ఆధ్వర్యంలో తాము చేపట్టిన సంక్షేమ పథకాలు, కార్పెంటర్స్ యొక్క సమస్యలను పరిష్క దించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఫోటోకి పాలాభిషేకం

**ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్**

**నగరి, మేజర్‌న్యూస్:** ఆటో కార్మికుల విజయదశమి సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రవి ఏసు లాజర్ అధ్యక్షతన విజయ దశమి వేడుకలు జరిగింది. అనంతరం ఆటో కార్మికులకు వాహనం మిత్ర డబ్బులు 15000 వేసినందుకు స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఆటో కార్మికులు మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫోటోకి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వాగతిస్తున్నాము కానీ ఆటో కార్మికులు కుటుంబ సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల సమస్యల పైన నిరంతరం ఏఐటియుసి పోరాటం చేస్తుందని అందులో భాగంగానే ఆటో కార్మికుల రవాణా రంగాన్ని ఇబ్బందిపరిచే ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 21 31ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై ఆధారపడకుండా పీజీలు డిగ్రీలు చంద్ర బాబు నాయుడు ఫోటోకి పాలాభిషేకం చేసిన యువకులు ఆటోలు తోడుకొని స్వయం ఉపాధితో కుటుంబాలను పోషిస్తున్నారు అలాంటి వారికి వాళ్ల కుటుంబ సంక్షేమం కోరుతూ ఆటో వర్కర్స్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక సందర్భాల్లో ఏఐటియుసి పోరాటం చేస్తుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సంబంధించి ఫైన్లను తగ్గించి ఆటో కార్మికులకు ఇన్సూరెన్స్ తగ్గించి నామం మాత్రం ఫీజుతో ఎఫ్సీలు చేసే విధంగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యదర్శి గుణ శేఖర్ వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు బాలాజీ జ్యోతి నాయుడు కృష్ణారెడ్డి సలీం శ్రీధర్ శ్రీనివాసులు గోపి కన్నయ్య ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రవి పాల్గొన్నారు.



# నేడు దివ్యాంగుల పెన్షన్లు పునఃపరిశీలన

**తిరుపతి రుయా హాస్పిటల్, శ్రీకాళహస్తి గూడూరు ఏరియా హాస్పిటల్ హాస్పిటల్స్ లో పునఃపరిశీలన కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి**

**శానిటేషన్, త్రాగునీరు, ఆహార వసతి వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లాలో దివ్యాంగుల పెన్షన్లు ఆరోగ్య (హెల్త్) పెన్షన్ల పునఃపరిశీలనకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.మంగళవారం సాయంత్రం జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డిఎల్డిఓలు, డిఎంహెచ్ఓ, పిసిహెచ్ఎస్, ఎన్టీఆర్ వైద్యసేవ కోఆర్డినేటర్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, ఎస్.వి. రుయా హాస్పిటల్ సూపరింటెండెంట్, ఏరియా హాస్పిటల్ శ్రీకాళహస్తి, ఏరియా హాస్పిటల్ గూడూరు సూపరింటెండెంట్లు, డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఏపీఎంసీ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో అనర్హులుగా గుర్తించి, నోటీసులు జారీ చేయబడిన పెన్షన్ దారులు 30 రోజుల లోపు అప్పీల్ చేసుకున్నవారి పునఃపరిశీలన కోసం రేపటి నుంచి రుయా హాస్పిటల్, శ్రీకాళహస్తి మరియు గూడూరు ఏరియా హాస్పిటల్స్ లో ప్రత్యేక నిపుణులచే పరిశీలన ప్రారంభమవుతుందని తెలిపారు. ఇందులో భాగంగా సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేయడం, లబ్ధిదారులను హాస్పిటల్‌కు తరలించడం, పునఃపరిశీలన కోసం అవసరమైన ఏర్పాట్లు చేయడం వంటి అంశాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ అడ్మిన్ సెక్రటరీలు, వెల్ఫేర్ సెక్రటరీలు లబ్ధిదారులకు నోటీసులు అందజేసి, హాస్పిటల్‌లో నిర్దిష్ట తేదీన హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందులో ఎలాంటి అలసత్వం లేదా నిర్లక్ష్యం చూపించినా చర్యలు తీసుకొనబడుతాయని తెలిపారు.



## సర్పంచి గోవిందయ్య చేసింది

# ఘోర తప్పిదమే

**మీడియాతో ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యేలు**

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్** చిత్తూరు జిల్లా,జీడీ నెల్లూరు నియోజకవర్గం,దేవళంపేటలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అక్కడి సర్పంచి గోవిందయ్య ఉద్దేశపూర్వకంగానే నిప్పంటించినట్లు పోలీసుల విచారణలో నిర్ధారణ అయిందని, సర్పంచి గోవిందయ్య వెనుక ఉండి ఈ ఘోర తప్పిదాన్ని చేయించాడని, వారిని విడిచిపెట్టబోమని ప్రభుత్వ విప్,జీడీ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ థామస్,పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్,ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యుడు యార్లగడ్డ వెంకట్రావు,చిత్తూరు శాసనసభ్యుడు గురజాల జగన్మోహన్,సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ స్పష్టం చేశారు.మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడారు. దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహానికి రెండు అడుగుల దూరంలోనే వైయస్సార్ విగ్రహం కూడా ఉందని,ఈ రెండు విగ్రహాలకు దూరంగా ఉన్న ఓ చిన్న పూరిపాకకు అర్ధరాత్రి రెండు గంటల సమయంలో నిప్పంటుకుంటే..ఆ పూరిపాక దుకాణ నిర్వాహకురాలు సులోచనమ్మ సర్పంచి గోవిందయ్యకు సమాచారం ఇవ్వడంతో ఆయన ఆ నిప్పులను అంబేద్కర్ విగ్రహంకు మళ్ళించి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వైసిపి ఈ ఘటనను వాడుకుంటూ తెలుగుదేశం పార్టీకి ఈ మచ్చ తేవాలని కుట్ర చేశారన్నారు.విచారణ చేపట్టిన పోలీసులు పక్కా ఆధారాలతో సర్పంచి గోవిందయ్యే అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టారని తేల్చారన్నారు. ఇప్పుడు ఈ కుట్ర తతంగం బయటపడడంతో వైసిపి నీచ రాజకీయాలు ప్రజలకు తెలిసాయన్నారు.తప్పు వారు చేసి టిడిపిపై నెట్టాలని చూడడం దారుణమన్నారు.ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఒక పరిశ్రమ అయినా నారాయణస్వామి తీసుకొచ్చారా అని ఎమ్మెల్యే థామస్ ప్రశ్నించారు. సమావేశంలో చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు సిఆర్ రాజన్ పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి

# జయంతి వేడుకలు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని ముడెప్ప సర్కిల్ నందు మంగళవారం విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు అయిన వాల్మీకి మహర్షి, జ్యోతిరావు పూలే, తెలుగు తల్లి విగ్రహాల కు పూలమాలలు వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులు గా ఉమ్మడి కూటమి నాయకులు సి.వి.రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శమి పతి,టీడీపీనాయకు పోలీస్ గిరి,బిజెపి మైనారిటీ నాయకులు అయూబ్ ఖాన్,రాజారెడ్డి, వాల్మీకి సంఘ నాయకులు డాక్టర్ శివ, అద్దాల నాగరాజ, మాల మహానాడు అశోక్,ఎమ్మార్ పిఎస్ నరసింహులు,రమణ,పట్టణ ప్రముఖుల ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి కి ఘన నివాళులు అర్పించారు. టిడిపి నాయకులు సి.వి.రెడ్డి మాట్లాడుతూ ఒక మనిషి తన జీవితంలో ఎలా మెలగాలి అన్నదానికి అద్భుతమైన రామాయణం రచించిన వాల్మీకి నీ అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈరోజు ఆయన జయంతిని పురస్కరించుకొని అందరం ఆయనకు ఘన నివాళులు అర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు,ఏఐటియుసి నాయకులు వెంకట రమణ రెడ్డి, సిపిఐ రామూర్తి,ఉమ్మడి కూటమి నాయకులు,ట్రస్ట్ సభ్యులు భరత్ భూషణ్, దేశది శ్రీనివాస్, పోలీస్ గిరి, వెంకట రమణ రెడ్డి,రవికుమార్ శెట్టి, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్


**పలమనేరు మేజర్‌న్యూస్:** వజ్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సూపర్





జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధికారి నరేంద్ర కుమార్ వచ్చేసారు. ఆయన మాట్లాడుతూ జీఎస్టీపై విద్యార్థులకు జీఎస్టీ పన్ను విధానం ప్రస్తుతం జీఎస్టీ సంస్కరణల అన్ని వర్గాలకు కలిగే ప్రయోజనాలను వివరించి వస్తు సేవలను కొనుగోలు చేసేటప్పుడు అవగాహన కలిగి ఉండి వ్యాపారస్తుల చేతిలో మోసపోకుండా పన్ను ప్రయోజనాలను నేరుగా పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా పర్యాటక శాఖ మేనేజర్ శ్రీలత, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నందీశ్వరయ్య, కోఆర్డినేటర్ డాక్టర్ బెనజీర్, అధ్యాపకులు డాక్టర్ వెంకటేష్ బాబు, వాసు, డా,గురు ప్రసాద్, కిరణ్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలసిన టిఎన్‌ఎస్‌ఎఫ్ నేత



**తిరుపతి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును నారావారి పల్లెలో మంగళవారం తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి హేమంత్ రాయల్ తీసుకెళ్లారు. త్వరలో పరిష్కరిస్తానని సీఎం చంద్రబాబు హేమంత్ రాయల్‌కు చెప్పారు.

## ఎర్రచందనం వాహనంతో సహా ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు

**ఎర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం వాహనంతోసహా ఇద్దరు స్మగ్లర్లను



అరెస్టు చేసినట్లు భాకరాపేట అటవీ క్షేత్రాధికారి ఎన్ వెంకట రమణ తెలిపారు. కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. భాకరాపేట– తలకోన రోడ్డు దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానిత కారు రావడంతో గమనించి కారును ఆపగా కొందరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారని, దీంతో సిబ్బంది చుట్టుముట్టి పట్టుకుని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఇద్దరిని అదుపులోకి తీసుకోగా, ముగ్గురు ముద్దాయిలు తప్పించుకున్నారని తెలిపారు. కారుతో సహా, ఆరు ఎర్రచందన దొంగలను స్వాధీనం చేసుకున్నామన్నారు. స్వాధీనం చేసుకున్న వాటి విలువ సుమారు రూ.10 లక్షలు ఉంటుందన్నారు. పట్టుబడిన ఇద్దరి ముద్దాయిలు తమిళనాడు రాష్ట్రానికి చెందిన చందిరన్ ఇజుములయి, తరుమన్ సామికన్ను లను తిరుపతి కోర్టులో హాజరుపరచగా జడ్జి 11 రోజులు రిమాండ్ విధించడం జరిగిందన్నారు. పారిపోయిన మిగిలిన ముగ్గురు ముద్దాయిల కోసం గాలింపు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది ఎఫ్ఎస్ఓ సలావుద్దీన్, ఎఫ్‌బిఓలు రాజేష్ కుమార్, ప్రదీప్ చంద్, రవి, డ్రైవర్ శంకర్, ఎన్.రోహిత్, ప్రొటెక్షన్ వాచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీకి చిరునామా జగన్ మోహన్ రెడ్డి -డా.యం.ఉమేష్ రావు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** తన జీవితమంతా అబద్దానికి, మోసానికి, ద్రోహానికి ప్రతిరూపంగా ఉంటూ, ఆహారంలో, విద్యలో, వైద్యంలో కల్తీని నిరంతర ప్రక్రియగా మార్చి వేసిన జగన్ మోహన్ రెడ్డి నకిలీకి చిరునామా అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. అన్నమయ్య జిల్లా, ములకల చెరువులో బయటపడిన కల్తీ మద్యం తయారీ కేంద్రం కేసులో మొత్తం 14 మందిని గుర్తించిన పోలీసులు ఇప్పటికే 10 మందిని అరెస్టు చేసారని, టీడీపీ నేతలు జయచంద్రా రెడ్డి, సురేంద్ర నాయుడుల ప్రమేయం పై దర్యాప్తు జరుగుతోందని, అంతకు ముందుగానే వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. వైసీపీ హయాంలో కల్తీ మద్యం తాగి చాలామంది చనిపోతే, అసెంబ్లీ సాక్షిగా వైసీపీ మంత్రి జోగి రమేష్ ఆ మరణాలను అవహేళన చేశారని,అదే ప్రస్తుత కూటమి పాలనలో కల్తీ మద్యాన్ని పట్టుకొని, నిందితులపై కేసులను నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా సీఎం చంద్రబాబు గారు తన పక్షపాతం రహిత పాలన తమది అని మరోసారి రుజువు చేశారని గుర్తు చేశారు. కల్తీ మద్యానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చిరునామాగా మార్చివేసి, ప్రజలు రక్త మాంసాలతో వ్యాపారం చేసి, కల్తీ మద్యం అమ్మి, ప్రజల ప్రాణాలతో ఆడుకున్న జగన్ రెడ్డి మద్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. మద్యపానం సేవించే వారిని 25 ఏళ్ళకి తాకట్టు పెట్టిన జగన్ రెడ్డికి, నకిలీ మద్యం గురించి మాట్లాడే అర్హత లేదని ఆరోపించారు. జగన్ రెడ్డి సొంత కుటుంబ సభ్యులు మద్యం వ్యాపారం చేస్తున్న విషయం నిజం కాదా ? ఆఫ్రికాలో వైఎస్ అనిల్ రెడ్డి చేత జగన్ రెడ్డి చేయించే వ్యాపారం ఏమిటో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభాగం



రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఎసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తిరుపతి పార్లమెంటు నాయకులు మణి, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.